17 వసంతాలు
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
గురువారం | 04 ఏప్రిల్ 2024 | పేజీలు 8

## చంద్రబాబు
# మనిషా.. శ్యాడిస్టా



మీరు వేసే ఓటు వల్ల తలరాతలు మారుతాయని ఆలోచించుకోండి
ఫ్యాన్ మీద రెండు బటన్లు నొక్కి..
లక లక అనే చంద్రముఖిని పెట్టేలో బంధించండి
పూతలపట్టు మేమంతా సిద్ధం సభలో సీఎం జగన్

**పూతలపట్టు, మేజర్ న్యూస్**

చంద్రబాబు ఎంతగా దిగజారిపోయాడంటే, ప్రతి నెల ఒకటో తారీఖు వచ్చే లోపు సెలవు దినమైన అవ్వతాతల ముఖంలో చిరునవ్వులు చూస్తు, వాళ్ల చేతిలో ఫెన్షన్ పెట్టే వాలంటీర్ల పై చంద్రబాబు కుట్ర పన్నాడు. చంద్రబాబు మనిషి అయిన నిమ్మగడ్డ ఇచ్చిన ఫిర్యాదుతో వాలంటరీ వ్యవస్థను రద్దు చేసే పరిస్థితులు కల్పించారు. అవ్వతాతలు ఫెన్షన్ అందుకునేందుకు నడవలేక పడుతున్న ఆగచాట్లు చూసినప్పుడు ఈ చంద్రబాబు మనిషా. శ్యాడిస్టా?...ఇలాంటి వ్యక్తికి మనం ఒటు వేయటం ధర్మమేనా, పేదవారి భవిష్యత్తును కాపాడుకునే ఈ యుద్ధంలో మీరంతా సిద్ధమేనా! మరోక్కసారి చెబుతున్నా.. మనం వేసే ఒట్లతో మీ తలరాతలు మారుతాయి.. ప్రతి ఇంటికి వెళ్లి చెప్పండి.. ప్రతి ఇంటికి లబ్ది చేకూరితే మళ్లి జగనన్నే తెచ్చుకుందామని, జగనన్నే మళ్లీ వస్తే వాలంటరీ మళ్లీ ఇంటికి వస్తాడని స్టార్ క్యాంపెయినర్లను బయటకి తీసుకువచ్చి.. మరో వంద మందికి మంచి గురించి చెప్పి, రెండు బటన్లు ఫ్యాన్ మీద ఒటు వేసి, లక లక అనే చంద్రముఖిని పెట్టేలో బంధించి,మళ్లీ రక్తం తాగేందుకు రాకుండా జాగ్రత్త పడాల్సిన బాధ్యత మనదే.. ఈ యుద్ధానికి మీరంతా సిద్ధమా!

మిగతా 3 లో



# కూటమి అభ్యర్థుల గెలుపు మా లక్ష్యం

సర్పంచ్ నుంచి ఎమ్మెల్యేగా సేవ చేసి ప్రజల మన్నలను పొందాను
పవిత్ర పుణ్యక్షేత్రాన్ని మరింత అభివృద్ధి చేయాలని పవన్ ఆదేశం
వైసిపి తిరుపతిలో చేసిన అభివృద్ధి దొంగ ఓట్లను చేర్చడమే
ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తాను
కూటమి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు, నేతలు స్పష్టం



అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్**

జనసేన టిడిపి బిజెపి నేతలందరి సమన్వయంతో ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా పనిచేసేందుకు తామంతా సిద్ధంగా ఉన్నామని జనసేన టిడిపి బిజెపి నేతలు స్పష్టం చేశారు. తిరుపతిలో నూతనంగా జనసేన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి, టిడిపి బిజెపి జనసేన నేతల ఆత్మీయ సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనసేన టిడిపి బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులుతో కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ కూటమి ఎంపీ అభ్యర్థి వరప్రసాద్, జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, నగర అధ్యక్షుడు రాజారెడ్డి, టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు నరసింహ యాదవ్,

మిగతా 2 లో

# పెన్షన్‌ల పంపిణీ పై వదంతులు నమ్మవద్దు

సచివాలయాలలో పెన్షన్లు పంపిణీ... జిల్లా వ్యాప్తంగా 2,74,553 మందికి పెన్షన్‌ల పంపిణీ
జిల్లా కలెక్టర్ సగిలి షణ్మోహన్



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సగిలి ఎస్.షణ్మోహన్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:**

జిల్లాలో పెన్షన్ ల పంపిణీ పై వచ్చే వదంతులు, అపోహలను నమ్మి భయాందోళనలకు గురికావద్దవని జిల్లా కలెక్టర్ సగిలి షణ్మోహన్ తెలిపారు.బుధవారం జిల్లా సచివాలయం లోని సమావేశ మందిరంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు, డిఆర్ఓ బి.పుల్లయ్యతో కలసి పెన్షన్‌ల పంపిణీ పై జిల్లా కలెక్టర్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్.షణ్మోహన్ మాట్లాడుతూ సామాజిక పెన్షన్ల పంపిణీ పై వచ్చే

మిగతా 2 లో

## జగన్ రెడ్డి అసమర్థతతోనే పెన్షన్ల పంపిణీలో జాప్యం

గాజుల ఖాదర్ బాషా



వివరాలు 4 లో

ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు

# పక్కా ఏర్పాట్లు చేపట్టండి

ఎన్నికల అధికారి అతిథి సింగ్



అధికారులకు సూచనలు ఇస్తున్న అతిథిసింగ్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**

సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికల సామాగ్రి పంపిణీకి, అభ్యర్థుల నుండి నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ అదితి సింగ్ అధికారులను ఆదేశించారు. నామినేషన్ల స్వీకరణకు, ఎన్నికల సామాగ్రి పంపిణీకి చేయాల్సిన ఏర్పాట్లపై బుధవారం అధికారులతో కలిసి మహిళా విశ్వ విద్యాలయం, అర్బన్ తహసీల్దార్ కార్యాలయంను పరిశీలించారు.

మిగతా 2 లో

## 2024 సార్వత్రిక ఎన్నికల్లో
# సీఎం జగన్మోహన్ రెడ్డిదే అంతిమ విజయం



సిద్ధం యాత్రలో పాల్గొన్న చెవిరెడ్డి, మోహిత్ రెడ్డి

175/175 స్థానాల్లో విజయకేతనం... చంద్రగిరి నియోజకవర్గం నుంచి తొలి విజయం
మరో 30 ఏళ్లు వైఎస్సార్సీపీ ప్రభుత్వ పాలన ... సంక్షేమాభివృద్ధికి పట్టం కట్టనున్న ప్రజానీకం
తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** 2024 సార్వత్రిక ఎన్నికల్లో సీఎం జగన్ మోహన్ రెడ్డికి ప్రజా మద్దతు సంపూర్ణంగా ఉంది.. వైఎస్ఆర్సీపీ 175/175 స్థానాల్లో విజయకేతనం ఎగుర వేస్తుందన్న బలమైన నమ్మకం ఉందని తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం సీఎం జగన్ "మేమంతా సిద్ధం" యాత్ర దామల చెరువు వద్ద చంద్రగిరి నియోజకవర్గంలోకి ప్రవేశిస్తున్న క్రమంలో భారీ స్థాయిలో స్వాగతం పలికారు. కళ్ళు చెదిరెలా జగన్ రోడ్ షో జరిగింది. సినిమా ఎలివేషన్ తరహాలో సీఎం జగన్ ఎంట్రీ ఇచ్చారు.ఇటీవల మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుటుంబాలు ఉమ్మడి చిత్తూరు జిల్లాను అడ్డాగా చేసుకుని అక్రమాలకు పాల్పడుతున్నారని, ఈ రెండు స్థానాల్లో ఓటమి తప్పదన్న ఆరోపణల నేపథ్యంలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఘాటుగా స్పందించారు.

మిగతా 2 లో



మొదటిపేజీతరువాయి....

## పెన్షన్‌ల పంపిణీ పై వదంతులు నమ్మవద్దు

నిరాధారమైన వార్తలను, వదంతులను నమ్మి లబ్ధిదారులు భయాందోళనలకు గురికావద్దని కోరారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికల కోడ్ నేపథ్యంలో సచివాలయ సిబ్బంది ద్వారా పెన్షన్ ల పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. జిల్లాలో ప్రతి నెలా 2,74,553 మంది లబ్ధిదారులకు రూ.80.39 కోట్లు పెన్షన్ల పంపిణీ చేపడుతున్నామని తెలిపారు. ఇందులో అధికంగా 1,46,496 మందికి వృద్ధాప్య పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతున్నదన్నారు. పెన్షన్ల పంపిణీకి గతంలో సచివాలయాల వారీగా వాలంటీర్ ద్వారా ఇంటింటికీ పెన్షన్ లు పంపిణీ చేయడం జరిగేదని, ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం వాలంటీర్లను పెన్షన్ పంపిణీకి వినియోగించరాదనే నిబంధనలతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామ ,వార్డు సచివాలయాల వద్ద గ్రామ,వార్డు సచివాలయ సిబ్బందితో పెన్షన్ ల పంపిణీ చేపడుతున్నామని తెలిపారు. పెన్షన్ దారులకు బ్యాంక్ అకౌంట్లు లేకపోవడం, బ్యాంక్ అకౌంటుకు ఆధార్ సీడ్ కాకపోవడం ద్వారా డిబిటి పద్ధతిలో పెన్షన్ చెల్లింపుకు ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉన్నందున సచివాలయాల ద్వారా పంపిణీ చేపట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సచివాలయాలకు రాగలిగిన వారికి 3వ తేది మధ్యాహ్నం నుండి పెన్షన్ల పంపిణీ చేస్తామని, రాలేని వారికి మూడు రోజుల తరువాత ఇంటి వద్దకే వెళ్ళి సచివాలయ సిబ్బందితో పంపిణీ చేసే కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రతి రోజూ ఉ.9.00 నుండి రా.7.00 వరకు సచివాలయాలలో సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. సార్వత్రిక ఎన్నికలలో భాగంగా అధిక భాగం సచివాలయ సిబ్బంది ఎన్నికల విధులలో నిగ్నమైన కారణంగా పెన్షన్ ల పంపిణీ దాదాపుగా ఒక వారం నుండి 10 రోజుల సమయం పట్టే అవకాశం ఉందన్నారు. ఎండలు అధికంగా ఉన్న సందర్భంగా పెన్షన్ ల కోసం సచివా లయాలకు వచ్చే వారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఏ ఎన్ ఎం లు ఓ ఆర్ ఎస్ పాకెట్ లు ను సచివాలయాలలో సిద్ధం చేసుకోవాలని తెలిపారు. పెన్షన్ ల పంపిణీలో జాప్యం లేక ఇతర సమస్యల ఫిర్యాదు కొరకు 6300433367 నెంబర్ తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో పలమనేరు, పుంగనూరు, కుప్పం నియోజకవర్గాలలో నీటి ఎద్దడి ఉండే అవకాశం ఉందని, ప్రభుత్వం తరఫున చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. సి-విజిల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులను స త్వరమే పరిష్కరించడం జరుగుతున్నదన్నారు. డిఆర్డిఏ పిడి తులసి, డి ఎల్ డి ఓ రవికుమార్ ఇతర సంబంధిత అధికా రులు పాల్గొన్నారు.

## అన్నం ప్యాకెట్లు పంపిణీ

**పలమనేరు మేజర్ న్యూస్** వృద్ధులకు పేదలకు అన్నం ప్యాకెట్లను బుధవారం ఉదయం పలమనేరు పట్టణంలో ఉన్న పేదలకు ప్రముఖ వ్యాపారవేత్త ఎల్లంపల్లి హరి పుట్టినరోజు సందర్భంగా అన్నం ప్యాకెట్లను జిల్లా దళిత నాయకుడు సామాజిక సేవ కార్యకర్త కే.చిన్నఆధ్వర్య ంలో పలమనేరు నుండి పుంగనూరుకువెళ్ళు రోడ్డు మార్గంలో రహదారి కి ప్రక్కన ఉన్నపేద ప్రజలకు అన్నం ప్యాకెట్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు.



## చంద్రబాబు మనిషా.. శ్యాడిస్టా:

అని సీఎం జగన్ అన్నారు.'మేమంతా సిద్ధం' బస్సు యాత్రలో భాగంగా 7వ రోజు బుధవారం సాయంత్రం చిత్తూరు జిల్లా పూతలపట్టు బైపాస్‌లో నిర్వహించిన బహిరంగ సభలో జగన్ మాట్లాడారు. పూతలపట్టులో మన చిత్తూరు జిల్లాలో ఈ రోజు ఒక మహా జనసముద్రం కనిపిస్తుంది, ఇది ప్రజల సముద్రం, జరగబోతున్నమహాసంగ్రామంలో మంచి వైపు నిలబడి యుద్ధం చేయటానికి సిద్ధం అంటున్న ఒక మహా ప్రజా సముద్రమిది అన్నారు.జరగబోయే ఎన్నికలకు రాష్ట్రంలోని ప్రజలకు రెండు ప్రత్యామ్యయాలు ఉన్నాయి, విశ్వసనీయత ఒక వైపు, మోసం ఒక వైపు ఉన్నాయి, నిజం ఒక వైపు, అబద్ధం ఒక వైపు, ఇంటి ఇంటి అభివృద్ధి ఒక వైపు అసూయ మరో వైపు, మంచి ఒక వైపు, చెడు మరో వైపు, వెలుగు ఒక వైపు, చీకటి మరోవైపు, ధర్మం ఒక వైపు, అధర్మం మరోవైపు.. ఈ రెండు ప్రజల ముందు ఉన్న ప్రత్యామ్యయాలు ప్రజలు ఇచ్చిన అధికారంతో ప్రతి ఇంటికి మంచి చేశాం, ఇంటి ఇంటికి మేలు చేస్తు పిల్లల భవిష్యత్తు కోసం సత్యనిష్టత మన అందరి ప్రభుత్వం ఒక వైపు ఉంది. మరో వైపు గతంలో మూడు సార్లు అధికారంలో ఉండి అబద్ధం, మోసం, చెడు, చీకటి వీటిన రీటర్న్ గీఫ్ట్ ఇచ్చిన బృందం మన కళ్ల ముందు మరోవైపు కనిపిస్తున్నాయి- ప్రజలకు మోసం చేయటమే అలవాటుగా పెట్టుకున్న చంద్రబాబుకు, ప్రజల పక్షాన ఉన్న జగన్ కు యుద్ధం- ఈ యుద్ధంలో పచ్చమీడియా, దత్తపుత్రుడు, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలంతా చంద్రబాబు పక్షముండి మీ బిడ్డ పై యుద్ధానికి వస్తున్నారు. ఇన్ని జెండాలు, పార్టీలు ఏకమవుతున్నాయి, కుతంత్రాలు, కుట్రలు జరుగుతున్నాయన్నారు. ధర్మాన్ని గెలిపించటానికి విలువలు, విశ్వసనీయతతో కూడిన రాజకీయనికి మీరంత సిద్ధమేనా.. అవినీతి జీవులను,, పెత్తందారులను ఓడించేందుకు 175/175 ఎమ్మెల్యేలు, 25/25ఎంపీ సీట్లు గెలిపించుకుని పేదలకు తోడుగా ఉండి డబుల్ సెంచరీ సర్కార్ స్థాపించేందుకు సిద్ధమేనా ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మంత్రులు, ఎమ్మెల్యే అభ్యర్థులు, స్థానిక నాయకులు వేలాది మంది కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

### 2024 సార్వత్రిక ఎన్నికల్లో..

## సీఎం జగన్మోహన్ రెడ్డిదే అంతిమ విజయం



స్థానిక నాయకులతో మాట్లాడుతున్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

. ఈ సందర్భంగా తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.. ముందుగా వారి విజ్ఞతకే వదిలేస్తున్నా అన్నారు. నిజంగా అంత నమ్మకం ఉంటే పెద్దాయన (చంద్రబాబు నాయుడు) ఎందుకు చంద్రగిరి నుంచి నిలబడలేదని ప్రశ్నించారు. చంద్రగిరి నియోజకవర్గం మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీకి అడ్డాగా ఉండేదని, నేడు వైఎస్ఆర్సీపీ విజయ పరంపర కొనసాగుతుందన్నారు. ఇక్కడ దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి పట్ల అపారమైన అభిమానం కలిగిన ప్రజలు ఉన్నారని తెలిపారు. చంద్రగిరిలో తప్పక వైఎస్ఆర్సీపీ జెండా ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు. సీఎం జగన్ "మేమంతా సిద్ధం" బస్సు యాత్రకు ప్రజలు స్వచ్ఛందంగా తరలివ చ్చేందుకు ఉత్సాహం చూపుతున్నారు. అంటే ఎన్నికల ఫలితాలు ఎలా ఉండబోతాయో ప్రతిపక్షాల ఊహకు వదిలేస్తు న్నావన్నారు. రాష్ట్రంలో వైఎస్ఆర్సీపీ దాదాపు గెలుపు ఖాయమని స్పష్టం చేశారు. 175 నియోజకవర్గాలలో విజయం సాధిస్తామని.. తొలి విజయం చంద్రగిరి నుంచి ప్రారంభం అవుతుందని తెలియజేశారు. వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం మరో 30 సంవత్సరాల కాలం కొనసాగుతుందన్నారు. సంక్షేమం, అభివృద్ధి పాలన చేపడుతున్న సీఎం జగన్ కు ప్రజలు పట్టం కడతారని వెల్లడించారు. ప్రజాక్షేత్రంలో సీఎం జగన్ తిరుగులేని నాయకుడు, ఆయన ఆధ్వర్యంలో ప్రజలకు సేవ చేసేందుకు భాగస్వామ్యం అవడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు.

## వైకాపాకు చిత్తు చిత్తుగా ఓడిపోతామనే భయం పట్టుకుంది



మాట్లాడుతున్న మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి

### మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి

**పలమనేరు సూర్య మేజర్ న్యూస్ :** వచ్చే ఎన్నికలలో చిత్తుచిత్తుగా ఓడిపోతామని భయం వైకాపాకు పట్టుకుందని అందుకే పేదల పెన్షన్ల విషయంలోనూ నీచ రాజకీయాలకు ఒడిగడుతోందని మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. పలమనేరు తెలుగుదేశం పార్టీ కార్యాలయ ంలో బుధవారం ఆయన మీడియా సమావేశంలో పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... వృద్ధులు,వికలాంగులు, వితంతువులు, పేదలకు అందించే పెన్షన్ల విషయంలోను రాజకీయాలు చేస్తూ వైకాపా నాయకులు ప్రతిపక్షంపై నెపం నెట్టడం నీచ సంస్కృతికి అద్దం పడుతుందన్నారు. సాక్షాత్తు కలెక్టర్లు తమ కాన్ఫరెన్స్ లోనే 3వ తేదీ రెండు గంటల దాకా అకౌంట్లో డబ్బులు రావని చెప్పినప్పటికీ వైసీపీ నాయకులు బుధవారం ఉదయం నుంచి వికలాంగులను సచివాలయం వద్దకు తీసుకొచ్చి ఇబ్బందులకు గురి చేయడం దారుణమన్నారు. ఇలా వృద్ధులను వికలాంగులను అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేయాలా అని ఆయన ప్రశ్నించారు. వారి సొంత సాక్షి పేపర్ లోనే మూడవ తేదీ పింఛన్ల పంపిణీ అని ప్రచురించి ఇప్పుడు ప్రతిపక్షాలపై దుష్ప్రచారం చేయడాన్ని ఆయన ఖండించారు. ఓవైపు జగన్ రెడ్డి నీచ రాజకీయాలు చేస్తున్నాడని వాళ్ల చిన్నాయన విషయమే చెల్లెలు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పే పరిస్థితుల్లో కూడా లేడన్నారు. అదే ధోరణితో ఆయనను స్థానిక నేతలు ఆదర్శంగా తీసుకుని గ్రామాలలో నీచ రాజకీయాలు చేస్తున్నారంటే తాము వచ్చే ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడిపోతామని భయం పట్టుకొనే ఇలాంటివి చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఎలక్షన్ కమిషన్ సచివాలయ ఉద్యోగుల ద్వారా చేపట్టదలచిన పింఛన్ల పంపిణీ కొరకు ముందుగా ప్రభుత్వం నుంచి రావాల్సిన డబ్బులు చెల్లించాలన్నారు. కాంట్రాక్టర్లకు పేమెంట్లు చెల్లించడంలో ఉన్న శ్రద్ధ వృద్ధులు,వికలాంగులకు ఇవ్వడంలో లేదా అని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా జగన్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే డబ్బులను అకౌంట్లో వేసి పేదలకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ మీడియా సమావేశంలో నాయకులు ఆర్.బి.సి కుట్టి, గిరిబాబు, సుబ్రహ్మణ్యం గౌడ్, నాగరాజు, బి.ఆర్. సి కుమార్, కృషమూర్తి గౌడ్, వీరప్ప, సుధాకర్, వెంకటమునిరెడ్డి, జనసేన నాయకులు దిలీప్, పూల చైతన్య, నాగరాజు, వెంకటేష్ తదితరులుపాల్గొన్నారు.

మొదటిపేజీతరువాయి....

## కూటమి అభ్యర్థుల గెలుపు మా లక్ష్యం

టీడిపి నగర అధ్యక్షుడు వట్టికుంట శంకర్నారాయణ, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధులు భాను ప్రకాష్ రెడ్డి, సామంచి శ్రీనివాసులు పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా డాక్టర్ హరిప్రసాద్ మాట్లాడుతూ స్థానిక ఎన్నికల తరహాలో సార్వత్రిక ఎన్నికలు కూడా నిర్వహించి గెలవాలని వైసిపి ప్రయత్నం చేస్తుందని, మీ ఆటలు సాగవని, ప్రజలు కూటమి వైపే ఉన్నారాన్నారు. వైసీపీని బంగాళాఖాతంలో కలపడం ఖాయమని స్పష్టం చేశారు.బిజెపి నేత భాను ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ గతంలో బీజేపీ, జనసేన, టీడిపి కూటమి గేలిచిందని గుర్తు చేశారు. ప్రజలు రానున్న ఎన్నికల్లో కూడా ఈ కూటమికే పట్టం కడుతారన్నారు. కమిషన్ పేరుతో ఎమ్మెల్యే టీటీడీ నిధుల్లో నుంచి 200 కోట్లు కొట్టేసారని విమర్శించారు. వారి స్వస్థలాన్ని విడిచి ప్రధాని మోదీ గుజరాత్ నుంచి, చంద్రబాబు కుప్పం నుంచి, పవన్ కళ్యాణ్ పిఠాపురం నుంచి పోటీ చేస్తున్నారని.. వారికి లేని అభ్యంతరం ఆరణి శ్రీనివాసులు కు ఒక్కడికే ఎందుకు అంటగడుతున్నారని ప్రతిప క్షాలను ప్రశ్నించారు. టిడిపి నేత నరసింహ యాదవ్ మాట్లాడుతూ.. కూటమిపై ప్రజలు నమ్మకం పెట్టాలని, ఆరణి శ్రీనివాసులు ప్రజా సేవ చేసే వ్యక్తి అని, వరప్రసాద్, శ్రీనివాసులు ప్రజలకు అందుబాటులో ఉంటారని, తిరుపతిలో కుటుంబ పాలనను తరిమికొడదామాని, కూటమి అభ్యర్థులను గెలిపించుకుందామని స్థానిక ప్రజలకు పిలుపునిచ్చారు. కూటమి ఎంపీ అభ్యర్థి వరప్రసాద్ మాట్లాడుతూ.. తాను ప్రజాసేవకే అంకితమయ్యానని, నన్ను వైసీపీలో తీవ్రంగా అవమానించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక వర్గానికే సీఎం పెద్దపీట వేశారని, నేను దళితుడను కాబట్టే నన్ను జగన్ చిన్నచూపు చూశాడన్నారు. జగన్ చుట్టూ రెడ్డి వర్గానికి చెందిన వారే ఉన్నారని, బీసీ ఎస్సీ ఎస్టీలకు వైసీపీలో సముచిత న్యాయం కల్పించలేదన్నారు. జగన్ మూరుడని, తిరుపతిలో స్వేచ్ఛగా ప్రజలు ఓటు వేసే పరిస్థితి లేదని, అవినీతి రాజకీయాలు మనకు వద్దని, ఈసారి కూటమి ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులుగా నన్ను, శ్రీనివాసులను గెలిపించాలని, తాము అందరికీ అందుబాటులో ఉంటామని ప్రజలను అభ్యర్థించారు. తిరుపతి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ తాను సర్పంచి నుంచి ఎమ్మెల్యేగా సేవ చేసి ప్రజల మన్నలను పొందానని, తిరుపతి పుణ్యక్షేత్రాన్ని మరింత అభివృద్ధి చేయాలని మా అధినేత పవన కళ్యాణ్ తనను ఆదేశించారని, భూమన తిరుపతిలో చేసిన అభివృద్ధి దొంగ ఓట్లను చేర్చడం ఒకటేనని, తిరుపతిలో చేసిన అభివృద్ధి శూన్యమని, పెద్ద ఎత్తున టిడిఆర్ బాండ్లలో అవినీతికి భూమున పాల్పడ్డారన్నారు. నన్ను గెలిపిస్తే నిత్యం ప్రజలకు అండగా ఉంటానని, నాకు ఒక అవకాశం ఇస్తే గతంలో ఎన్నడూ దీని విధంగా తిరుపతిలో అభివృద్ధిని చేసి చూపుతానని ఆయన స్పష్టం చేశారు. దళితుడను చంపి డోర్ డెలివరీ చేసిన వైసీపీ లాంటి పార్టీలు మనకొద్దని వ్యక్తం చేశారు. తిరుపతిలో వైసీపీ రౌడీయిజం, దౌర్జన్యాలు పోవాలంటే ప్రజలు జనసేన, టీడిపి, బిజెపి కూటమినే గెలిపించాలని, నాకు ఒక అవకాశం ఇవ్వండి అభివృద్ధి అంటే ఏంటో చేసి చూ పెడతానని శ్రీనివాసులు కోరారు. ఈ కూటమిలో అందరూ కలిసి పని చేద్దామని, ఎక్కడైనా చిన్న వేదాభిప్రాయాలు ఉంటే వాటిని సరిదిద్దుకుంటామని, ప్రతి ఒక్కరికి తాను అందుబాటులో ఉంటానని, ముడు పార్టీల నేతలు, కార్యకర్తలు, వీరమహిళలు ఈ ఎన్నికల్లో కీలకపాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు

## పక్కా ఏర్పాట్లు చేపట్టండి

ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ ఎన్నికల నిర్వహణలో



అంద రు అధికారులు బాధ్యతాయు తం గా పని చేయాలన్నారు. ఎ న్నికల నిర్వహణకు వినియోగించే సామాగ్రి పంపిణీ, స్వీకరణకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపడుతూ సామాగ్రి పంపిణీకి, స్వీకరణకు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేయా లన్నారు. బస్సులు వచ్చి వెళ్లేలా, ఎన్నికల సిబ్బంది ఉండేందుకు కూడా అధికారులు చర్య లు చేపట్టాలన్నారు. ఎన్నికల్లో పాల్గొనే అభ్యర్థుల నుండి నామినేషన్ల స్వీకరణ జరుగుతుందన్నారు. ఇందుకోసం కూడా జాగ్రత్తగా అన్ని ఏర్పాట్లు చేయాలని, అన్ని ఏర్పాట్లు కూడా ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు చేయా లన్నారు. కమిషనర్ వెంట అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డెప్యూటీ కమిషనర్ అమరయ్య, అర్బన్ తహసీల్దార్ నారాయణ రెడ్డి, డిప్యూటీ తహసీలారులు జీవన్, అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

## టిడీపీఅధికారంలోకి వస్తే రైతు సమస్యలన్నిటిని పరిష్కరిస్తాం



స్థానికులతో మాట్లాడుతున్న థామస్

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మండలంలో ఉన్న రైతులు సమస్యలన్నిటిని పరిష్కరిస్తామని గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ థామస్ అన్నారు. కార్వేట నగరం మండలం ముక్కరవానిపల్లి పంచాయతీలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ, సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కరపత్రాలు పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్ళగా అపూర్వ స్వాగతం పలుకు తెలుగుదేశం పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మండలంలో ఉన్న కృష్ణాపురం జలాశయాన్ని ఆధునికరించి స్థాయి పెంచితే దాదాపు ఐదు సంవత్సరాలు పాటు త్రాగునీటికి సాగునీటికి ఇబ్బంది లేకుండా ఉంటుందన్నారు. కత్తిర పల్లి పంచాయతీ సమీపంలో నూతనంగా ప్రాజెక్టు నిర్మాణం చేపట్టడం వలన 10 గ్రామాలు పూర్తిగా మునిగిపోవడం వల్ల రైతులు ఇబ్బంది పడుతున్నారని ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి వద్దకు గ్రామస్తులు ప్రాజెక్టు నిలిపివేయాలని వినతి పత్రం అందించిన పట్టించుకోవడంలేదని ఆవేదన మహిళల రైతులు ఆయన దృష్టి తీసుకోవడంతో ఆయన వెంటనే స్పందించి అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ ప్రాజెక్టు నిర్మాణ పనులను పూర్తిగా నిలుపుదల చేస్తామని రైతులందరినీ ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. దీంతో గ్రామస్తులు తెలుగు దేశం పార్టీకి మద్దతు ఇస్తామన్నారు. మహిళలకు ఉచితంగా ఏడాదికి మూడు సిలిండర్లు , మహిళలకుఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, యువ గళం నిధులతో నిరుద్యోగ భృతి 3000 ఇవ్వడం జరుగుతుంది అన్నారు, రైతులకు ఏడాదికి 20 వేల రూపాయలు, ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రాయ యాదవ్, ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి , జనసేన పార్టీ నియోజకవర్గ బాధ్యులు యుగంధర్, బిజెపి నాయకులు యువరాజు, రాజశేఖర్, రాజేంద్ర, తెలుగుదేశం నాయకులు, మాజీ డివిల్ డి ఎ చైర్మన్ అక్కల తిరుమలనాద్, చైర్మన్ గుండయ్య రమేష్, తిరుమలయ్య, హేమంత్ రెడ్డి, నేత ఈశ్వర్, రాజా దామోదరం, కార్యకర్తలు నాయకులు కార్యకర్తలు అభిమానులు మూడు పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

## ఇండియన్ బ్యాంకును పరిశీలించిన డిఆర్డిఏపీడి తులసి

**కార్వేటినగరం మేజర్ న్యూస్:** కార్వేటి నగరం మండలంలో ఉన్న ఇండియన్ బ్యాంకును డిఆర్‌డీఏ పీడీ తులసి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మహిళా సంఘాల ప్రతినిధులతో ప్రత్యేకంగా మాట్లాడారు. వారికి అందిస్తున్న లోన్ల వివరాలను అడిగి తెలుసుకొని వాటిని త్వరితగతిన చెల్లించి మరిన్ని లోన్లను పొందాలని కోరారు

# ఎన్నికలలో పాల్గొనే సిబ్బందికి విధులు కేటాయించాం



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సగిలి షణ్మోహన్

### జిల్లా కలెక్టర్ సగిలి షణ్మోహన్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో పాల్గొనే సిబ్బందికి విధుల కేటాయింపుకు సంబంధించి ఏప్రిల్ 4వ తేదీన తొలి ర్యాండమైజేషన్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ సగిలి షణ్మోహన్ పేర్కొన్నారు బుధవారం జిల్లా సచివాల యంలోని సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి వివిధ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు తొలి ర్యాండమైజేషన్ లో పిఓ, ఏపీఓ, ఓపిఓలకు విధుల కేటాయింపులో భాగంగా సంబంధిత నియోజకవర్గం, మండలాలను కేటాయించడం జరుగుతుందన్నారు. పిఓ లుగా ఉపాధ్యాయులు, ఈఈలు, డిఇలు నియామకం కాబడ్డారని, ఏపీఓలు, ఓపిఓ లుగా ఇతర సిబ్బందిని నియామకం చేయడం జరిగిందన్నారు. ఎన్నికల విధులు నిర్వర్తించే ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం ఉంటుందని, హోం ఓటింగ్ నిర్వహణపై కసరత్తు జరుగుతున్నదని తెలిపారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు వాలంటీర్ల మూకుమ్మడి రాజీనామాలను ప్రోత్సహిస్తున్నారని, ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని, నగరి నియోజకవర్గం విజయపురం మండలం పాత ఆర్కాట్ కు చెందిన రాజేశ్వరి, సురేష్, మహారాజపురం ప్రభుత్వ మద్యం దుకాణంలో సేల్స్ మెన్ గా పనిచేస్తున్న దేవరాజులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారని వీరిపై చర్యలు తీసుకోవాలని, సామాజిక పింఛన్ల పంపిణీ లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి దృష్టికి తీసుకొని రాగా ఈ అంశాలన్నింటినీ పరిశీలిస్తామని సామాజిక పెన్షన్లు పంపిణీకి పగడ్బందీగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జే సి పి. శ్రీనివాసులు, డిఆర్ఓ బి పుల్లయ్య, ఇండియన్ సెషన్ కాంగ్రెస్ ప్రతినిధి పి. భాస్కర్, పరదేశి లు, టి డి పి ప్రతినిధులు సురేంద్ర కుమార్, కొండయ్యలు, వై. యస్. ఆర్ సి పి ప్రతినిధి సూర్య ప్రతాప్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలో ఆపరేషన్ స్వేచ్ఛ నిర్వహణ

### జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి డాక్టర్ ఐ. కరుణ కుమార్



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ఈనెల 5 తేది నుండి 11 తేదీ వరకు జిల్లా ఆపరేషన్ స్వేచ్ఛ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ ఐ. కరుణ కుమార్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక జిల్లా కోర్టులోని న్యాయ సేవ భవనం నందు ఈ నెల 5 నుండి 11 వరకు జిల్లాలో నిర్వహించే ఆపరేషన్ స్వేచ్ఛ కార్యక్రమం నిర్వహణ పై మీడియా సమావేశమ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఇచ్చినటువంటి ఉత్తర్వుల మేరకు జిల్లాలో ఈ నెల 5 వ తేదీ నుండి 11 వ తేదీ వరకు ఆపరేషన్ స్వేచ్ఛ అనే కార్యక్రమంను ప్రారంభించడం జరుగుతుందన్నారు. బాలలు వికసమే దేశ వికాసం ఎందుకంటే నేటి బాలలే రేపటి పౌరులు రేపటి పౌరులే ఈ భారత దేశాన్ని నడిపించాల్సిన మనుషులని తెలిపారు. ఈ విషయాన్ని మనం మననం చేసుకుంటూ పిల్లలు ఎవరు అయితే వెట్టిచాకిరీ వ్యవస్థ లో ఇరుకుపోయి, ఆ వ్యవస్థ నుండి బయటకి రాలేని బాల బాలికలను స్వేచ్ఛ యుతమైన వాతావరణం లో నికి తీసుకురావడా కోసం ఈ కార్యక్రమాని నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాంటి వారిని స్వేచ్ఛా యుతమైన వాతావరణం, జీవన్నాని కల్పిస్తూ వారికి ప్రాథమిక హక్కులను బాల బాలికలకు కల్పించాలన్న సువర్ణమైనటు వంటి ఆ యొక్క అవశ్యకతోనే మనం జిల్లాలో ఈ ఆపరేషన్ స్వేచ్ఛ అనే కార్యక్రమన్ని కుంటున్నామని, ఆపరేషన్ స్వేచ్ఛా అనే కార్యక్రమాన్ని జిల్లాలో గత జనవరిలో నిర్వహించమని, క్రైమ్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్మెంట్స్ వారు ఇచ్చినటువంటి సమాచారం మేరకు 75 మంది పిల్లలను ఆపరేషన్ స్వేచ్ఛలో రెస్క్యూ చేసి వాళ్ళని విడుదల చేసి అందులో విడుదల చేసిన వారిలో 72 మంది బాలలు, 3 బాలికలు అన్న విషయాన్ని మనం గుర్తు పెట్టుకుంటే మనకి దాన్ని బట్టి అర్థం అవుతుంది అంటే రాష్ట్ర లో అక్కడ అక్కడ మనకి ఈ విధమైన సంఘటలను జరుగుతున్నాయని తెలుస్తోంది, గత జనవరిలో నిర్వహించిన ఆపరేషన్ స్వేచ్ఛ కార్యక్రమంలో ఏ విధమైనటువంటి ఈ చక్రంలో వెట్టిచాకిరీ చట్టం లో ఇరుక్కుపోయిన బాల బాలికలు ఎవరు కూడా కనబడలేదని తెలిపారు. జనవరి నుండి ఈ మధ్య కాలంలో ఎవరు అయిన అలాంటి చట్టంలో చిక్కుకుపోయారు ఏమో అనే అంశాన్ని మనం దృష్టిలో పెట్టుకొని ఈ నెల 5 నుండి 11 వ తేదీ వరకు నిర్వహించే ఈ ఆపరేషన్ స్వేచ్ఛ ముఖ్య ఉద్దేశం అపేర్షన్ ముష్కాన్ అంటే ప్రతి బాల బాలిక మోహంలో చిరు నవ్వును నింపే ఈ ప్రయత్నాన్ని మనందరం చేయాలిని, ముఖ్యంగా పోలీస్,స్త్రీ శిశు సంక్షేమ, కార్మిక శాఖల అధికారులు సమన్వయం చేసుకొని ఈ ఆపరేషన్ మూష్కాన్ నిర్వహించవలసిన అవశ్యకత ఉందన్నారు. హై కోర్టు వారు, ఆంధ్ర ప్రదేశ రాష్ట్ర న్యాయ సేవదికర సంస్థ వారు ఇచ్చిన సమాచారం ఈ నెల 5 ప్రారంభించి ర్యాలీలను అవగాహన సదస్సులను నిర్వహించడం జరుగుతుందన్నారు. వివిధ విభాగాలకు సంబంధించి అందరినీ కూడా సమాజంలో నలుమూలలు తిప్పి ఇలాంటి సంఘటనలు ఉన్నాయేమో పరిశీలన చేసి ఆ పరిశీలనలో ఎవరు అయిన ఆ చట్టం లో ఇరుక్కుపోతే వారికి వారందరినీ కూడా మంచి వాతావరణం లోనికి తీసుకురావడానికి కృషి చేద్దాం అన్న విషయాన్ని మరో ఒక్క సారి మీ అందరికీ కూడా తెలియజేస్తూ ప్రతి బాల బాలికల మోహం మీద చిరునవ్వు ను నింపాలని తెలిపారు.

# బహుదూర్ పేట శ్రీ శ్రీ నల్లగంగమ్మ అమ్మవారికి సారె సమర్పణ



నల్ల గంగమ్మకు సారి సమర్పిస్తున్న దేవస్థానం చైర్మన్

### దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం బహుదూర్ పేటలో వెలసిన శ్రీ శ్రీ నల్ల గంగమ్మ అమ్మవారు జాతర సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు సారెస మర్పించారు. అనంతరం దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు శ్రీ శ్రీ నల్ల గంగమ్మ అమ్మవారికి సారె సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అమ్మ వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గుమ్మడి బాలకృష్ణయ్య, పూల కృష్ణమూర్తి, కలుత్తూర్ మునిరాజా, మొగరాల గణేష్, కొల్లూరు హరినాథ్ నాయుడు, పత్తిమణి,కొట్టే నరేష్, పాలమంగళం శివ, ప్రకాష్, అమర్, సుధీర్, సాయి, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** వేసవికాలంలో ప్రజలును దృష్టిలో ఉంచుకొని వారి దాహార్తి తీర్చేందుకు టిటిడి ఎంప్లాయిస్ బ్యాంక్ అసోసియేషన్, ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్తా ఆధ్వర్యంలో బుధవారం టిటిడి పరిపాలన ముందు చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చీర్ల కిరణ్, అసోసియేషన్ కార్యవర్గంతో కలసి చలివేంద్రాన్ని ప్రారంభించి సుమారు వెయ్యి మందికి మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండే ఎండలలో భక్తులకు, ఉద్యోగులకు, విద్యార్థులకు, ప్రజలకు దాహార్తి తీర్చడానికి చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తితిదే ఎంప్లాయిస్ బ్యాంకు డైరెక్టర్లు శివకుమార్, హేమలత, తితిదే ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు సునీల్ కుమార్, శ్రీహరి, రేఖ, వంకీపురం పవన్, మణికంఠ, జల్లా శివ ప్రసాద్, ధరణి కుమార్, అశోక్ కుమార్, విశ్వనాధం, గోపి కుమార్ రెడ్డి, రవి కుమార్, తేజేశ్వర్ రెడ్డి, ఈశ్వర్ నాయక్, సింగారబాబు, మస్తాన్ రావు, నాగరాజు పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో రేమాండ్స్ గ్రూప్ అధినేత గౌతమ్ సింఘానియా



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని రేమాండ్స్ గ్రూప్ అధినేత గౌతమ్ సింఘానియా దర్శించుకున్నారు. బుధవారం ఉదయం విఐపీ విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపం లో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు పట్టువస్త్రంతో సత్కరించి శ్రీవారి తీర్థప్రసాదాలు అం దజేశారు. ఆలయం వెలుపల గౌతమ్ సింఘానియా మీడియాతో మాట్లాడుతూ ముంబైలో శ్రీవారి ఆలయాన్ని నిర్మిస్తున్నామని సెప్టెంబర్ 9 2025లో ఆలయం భక్తులకు అందుబాటులోకి తీసు కొస్తామన్నారు. డెబ్బై కోట్ల వ్యయంతో ఆలయ నిర్మాణం చేపడు తునమన్నారు. తిరుమల శ్రీవారి ఆలయానికి నమూనాగా ముం బై ఆలయాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు.

## ఏప్రిల్ 5న డయల్ యువర్ ఈవో

**తిరుమల, మేజర్‌న్యూస్:** డయల్ యువర్ ఈవో కార్యక్రమం ఏప్రిల్ 5వ తేదీ శుక్రవారం ఉదయం 9 నుండి 10 గంటల వరకు తిరుపతి టీటీడీ పరిపాలన భవంలోని మీటింగ్ హాల్‌లో జరుగనుంది. ఈ కార్యక్రమాన్ని శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్ ప్రత్యక్ష ప్రసారం చేస్తుంది. ఈ కార్యక్రమంలో భక్తులు తమ సందేహాలను, సూచనలను టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డికి ఫోన్ ద్వారా నేరుగా మాట్లాడి తెలుపవచ్చు. ఇందుకు భక్తులు సంప్రదించవలసిన నెంబరు 0877-2263261.

## ఎంపీటీసీ రాధిక ఆధ్వర్యంలో సిద్ధం సభ

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** పూతలపట్టు మండలంలో నిర్వహించిన సిద్ధం సభకు వెదురుకుప్పం ఎంపీటీసీ రాధికా పురందరి రెడ్డి ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో ప్రజలు తరలి వెళ్లారు. బుధవారం వైఎస్ఆర్సిపి నేత జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ బహిరంగ సిద్ధం సభకు వెదురుకుప్పం మండలం నుండి ప్రజలు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. సిద్ధం సభకు వెదురుకుప్పం ఎంపీటీసీ జండా ఊపి ప్రారంభించారు.



సిద్ధం సభకు జండా ఊపి ప్రారంభిస్తున్న ఎంపీటీసీ

# జగన్ రెడ్డి అసమర్థతతోనే పెన్షన్ల పంపిణీలో జాప్యం


ప్రచారం నిర్వహిస్తున్న గాజుల ఖాదర్‌బాషా

### తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి,కుప్పం నియోజకవర్గ పరిశీలకులు గాజుల ఖాదర్ బాషా

**కుప్పం, మేజర్‌న్యూస్:**గతంలో మద్యం షాపుల ముందు టీచర్లు, వీఆర్వోలను పెట్టీ,సినిమా హాళ్ల దగ్గర ఎమ్మార్వో ఆర్డీవోలను పెట్టారు.వాలంటీర్లు లేకపోతే సచివాలయ సిబ్బంది, ఇతర సిబ్బందితో పెన్షన్లు పంపిణీ ఎందుకివ్వడం లేదు? అని గాజుల ఖాదర్బాషా పేర్కొన్నారు.బుధవారం నాడు ఆయన ఇంటింటికి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా గాజుల ఖాదర్ బాషా మాట్లాడుతూ..ప్రభుత్వ ఖజానా ఊడ్చేసి సొంత వారికి బిల్లులు చెల్లించారన్నారు.ఖజానాలో డబ్బు లేకపోవడంతో అప్పు పుట్టే వరకు పెన్షన్లు జాప్యం చేశారన్నారు.ఇళ్ల వద్ద ఇచ్చేందుకు కలెక్టర్లు సరేనన్నా.. జవహర్ రెడ్డి, మురలీధర్ రెడ్డి వ్యతిఒకించడానికి కారణమేంటి? అని ప్రశ్నించారు.పెన్షన్ అందకుండా చేసిన విధానం, కుట్రను ప్రజలు గమనిస్తున్నారు.పెన్షన్లు పంపిణీలో జగన్ రెడ్డి అసమర్థతను ప్రతిపక్షాలపైకి నెట్టేయడం సిగ్గుచేటు అన్నారు.పేదల పెన్షన్ సొమ్మును పందికొక్కులకు దారబోసిన దుర్మార్గుడు జగన్ రెడ్డి అని తెలిపారు.చంద్రబాబు ఐదేళ్లలో 21 లక్షల కొత్త పెన్షన్లు ఇచ్చి, నగదు రూ.1800 పెంచారు.జగన్ రెడ్డి ఐదేళ్లలో కొత్తగా ఇచ్చిన పెన్షన్లెన్ని, పెంచిన నగదెంత? అని ప్రశ్నించారు.ఈ రోజు పెన్షన్ల పంపిణీ ఉందని తెలిసినా సచివాయాల్లో నగదు ఎందుకు అందుబాటులో లేదు? అన్నారు.గోబెల్స్ ప్రచారంలో జగన్ రెడ్డి దిట్ట కోడి కత్తి, వివేకా హత్య కేసు, పింక్ డైమండ్ లాగానే ఇప్పుడు పెన్షన్లు అధికారుల్ని అడ్డం పెట్టుకుని పెన్షన్ దారులపై కుట్రలు పెన్షన్ సొమ్మును అస్మదీయులకు దారబోయడంతోనే పెన్షన్లకు ఆటంకాలు మార్చి 16-30 మధ్య రూ.13 వేల కోట్లు కాంట్రాక్టర్లకు చెల్లించడం నిజం కాదా..ఇళ్ల వద్దే పెన్షన్ ఇచ్చేందుకు కలెక్టర్లు సంసిద్ధత తెలపడం నిజం కాదా? అని ప్రశ్నించారు.సెర్ప్ సీఈవో మురలీ ధర్ రెడ్డి, సీఎస్ జవహర్ రెడ్డి అడ్డుకోవడం నిజం కాదా?వాలంటీర్లు లేకపోతే సచివాలయ సిబ్బంది, సెర్ఫ్ సిబ్బంది లేరా?ఒకసారి నమ్మి మోసపోయారు.. మరోసారి నమ్మేందుకు ప్రజలు సిద్ధంగా లేరు అని చెప్పారు. చంద్రబాబు ఐదేళ్లలో రూ.1800 పెంచితే జగన్ రెడ్డి పెంచింది వెయ్యి మాత్రమే చంద్రబాబు బడ్జెట్ ఎంత.. ప్రస్తుత బడ్జెట్ ఎంత?జగన్ పాలనలో ధరల బాదుడు, పన్నుల వాత, ఛార్జీల మోత తప్ప సంక్షేమం ఎక్కడ? అని ప్రశ్నించారు.ముస్లింలు చూస్తే పూర్తిగా మోసపోయాము జగన్ రెడ్డి పరిపాలనలో అంటున్నారు.ముస్లింలకు ఏ న్యాయం చేయకపోయినా లలిత సంగీత కచేరి మాదిరిగా డబ్బా కొట్టుకుంటున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అన్నారు. ముస్లింలందరూ కూడా చంద్రబాబు నాయుడురిని ముఖ్యమంత్రి సీటులో కూర్చో పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. జగన్ రెడ్డిని ముఖ్యమంత్రి సీట్ నుండి దించేందుకు కూడా సిద్ధంగా ఉన్నారని తెలిపారు. తెలుగదేశం పార్టీ సీనియర్ నాయకులు సర్దార్ నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు జాకీర్ షాది ఖానా కమిటీ మాజీ చైర్మన్ అన్సర్ షబ్బీర్ హీదాయత్ హైదర్ పాల్గొన్నారు.

## సైకిల్ గుర్తుకి ఓటు వేసి గెలిపించండి

### బొజ్జల సుధీర్ రెడ్డి


ప్రచారం నిర్వహిస్తున్న బొజ్జల సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**శ్రీకాళహస్తి పట్టణం 1,2,3 వ వార్డులో ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ - జనసేన - బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని ప్రతి ఇంటికి వెళ్లి అభ్యర్థించారు. అదేవిదంగా నారా చంద్రబాబు నాయుడు గారు ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పట్టణం తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్, క్లస్టర్ మిన్నల్ రవి, దసరాధచారి,తిరుపలయ్య,సన్నీ, రామకృష్ణ, వెంకయ్య బాబు, దిలీప్, సాయి, గోవింద్ నాయకులు, పాల్గొన్నరు.

## సచివాలయం వద్ద ఫెన్షన్ల పంపిణీ

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:**పెద్దపంజాణి మండల కేంద్రంలోని గ్రామ సచివాలయం వద్ద బుధవారం పెన్షన్లను పంపిణీ ప్రారంభించారు. గ్రామ సచివాలయం పరిధిలో 517 మంది పెన్షనర్లు కు 15 లక్షల ముప్పై తొమ్మిది వేలు పంపిణీ చేయనున్నట్లు పెద్దపంజాణి గ్రామ పంచాయితీ కార్యదర్శి సుబ్రహ్మణ్యం తెలిపారు. వృద్ధులకు ఇంటికి వెళ్లి పెంచన్ డబ్బు అందించేందుకు ఏర్పాట్లు చేశామని, సచివాలయం వద్ద పెన్షన్ దారులు ఇబ్బంది పడకుండా మంచి నీటి సౌకర్యంతో సహా అన్ని సౌకర్యాలు కల్పించినట్లు ఆయన చెప్పారు.


ఫెన్షన్‌ను అందచేస్తున్న దృశ్యం

### శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం

## అనుబంధ ఆలయాలకు మండల అభిషేకం పూజలు

### దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు


మండల అభిషేక కార్యక్రమంలో పాల్గొన్న శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయాలైన మార్కండేయ తీర్థం, వేయి లింగాలకొన, దుర్గేశ్వర స్వామి దేవాలయం,శ్రీకాళహస్తి, ఈ టి సి సెంటర్ శివాలయం, ఊరుందూరు గ్రామంలో అన్నపూర్ణాదేవి సమేత శ్రీ నీలకంఠేశ్వర స్వామి వారికి మహా మండలాభిషేక పూజలు శాస్త్ర యుక్తంగా నిర్వహించారు. అనుబంధ ఆలయాలకు పూర్వవైభవం తీసుకురావడమే ధర్మకర్తల మండలి లక్ష్యమని శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు తెలిపారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయాలైన మార్కండేయ తీర్థం, వేయిలింగాలకొన, దుర్గేశ్వర స్వామ సెంటర్ నందలి శివాలయం, ఊరుందూరు గ్రామంలో అన్నపూర్ణాదేవి సమేత శ్రీ నీలకంఠేశ్వర స్వామి వారికి మహా కుంభాభిషేకం నిర్వహించి 41రోజులు అయిన సందర్భంగా మహా మండలాభిషేక పూజలు శాస్త్ర యుక్తంగా చేపట్టారు.ఈ పూజాది కార్యక్రమాల్లో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పాల్గొని విశేష పూజలు జరుపుకున్నారు. దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధం ఆలయాలకు పూర్వ వైభవం కల్పించే లక్ష్యంగా 20 నుంచి 30 ఏళ్ల గా మహా కుంభాభిషేకాలు జరగని ఆలయాల అన్నింటికీ కుంభాభిషేకాలు నిర్వహించి మూలవిరాట్లకు పూర్వ తేజస్సు వచ్చేలా పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యురాలు భారతి, పసల సుమతి,ప్రధాన అర్చకులు సంబంధం గురుకుల్ ఉప ప్రధాన అర్చకుడు దక్షిణామూర్తి,అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్, ఏఈఓ సతీష్ మల్లిక్,అనుబంధ ఆలయాల ఇంచార్జ లక్ష్మయ్య వేద పండితులు సంగమేశ్వర శాస్త్రి,పరిచారకుడు గోవింద శర్మ, మోహన్ శర్మ, పాలమంగళం రవి, దేవస్థాన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ పార్టీ నాయకులు తెలుగుదేశంలో చేరిక

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం ఉరందూరు గ్రామంలో టిడిపి,జనసెన,బిజెపి పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుదీర్ రెడ్డి అధ్వర్యంలో ఏర్పేడు మండలం కందాడు గ్రామానికి చెందిన బి.సీ సంక్షేమ సంఘం చిత్తూరు జిల్లా మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి బొడుగు మునిరాజ యాదవ్ చెల్లూరు సర్పంచ్ తేనెబండ్ల జనార్ధన్ వారి అనుచరులతో సుమారు 30 కుటుంబాలు నేడు తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భగా వారు మాట్లాడుతూ యాదవులకు తెలుగుదేశం పార్టీ పుట్టినిల్లు బీసీలకు వైసీపీ ప్రభుత్వం విధి విధానాలు నచ్చక తాము ఏర్పేడు మండల తెలుగు దేశం పార్టీ ఇంచార్జి పేరం దనంజయలు నాయుడు నాయకత్వంలో బొజ్జల వెంకట సుదీర్ రెడ్డి అధ్వర్యంలో నేడు తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగిందని వారు తెలిపారు సుదీర్ రెడ్డినీ ఎమ్మెల్యే గా గెలిపించే వరకు తాము రాత్రి, పగలు తేడా లేకుండా శ్రమిస్తామని వారు తెలియజేశారు. ఈ సందర్భంగా బొజ్జల సుదీర్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ పార్టీ కి కాలం చెందిందని వారి అరాచక పాలన నచ్చకనే నేడు కాందాడు గ్రామానికి చెందిన ప్రజలకు తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కేవలం చంద్రబాబు నాయుడు మాత్రమే సాధ్యమని వైసీపీ పార్టీకి కాలం చెల్లిందని రాబోయే ఎన్నికల్లో ప్రజలకు తగు గుణపాఠం చెప్పి చిత్తు, చిత్తుగా వొడిస్తరని అఖండ మెజారిటీతో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని వారు అన్నారు.ఏర్పేడు మండల అధ్యక్షులు పున్నారావు, తెలుగుయువత అధ్యక్షులు పేరం నాగరాజు నాయుడు, ఏర్పేడు మండల కార్యదర్శి కేశినేని సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.


పార్టీలోకి చేరిన వారితో బొజ్జల సుధీర్ రెడ్డి

## మహిళలు అన్నీ రంగాలలో ముందుకు రావాలి

### యువ నేస్తం అధ్యక్షులు మునిశేఖర్


మహిళలతో మాట్లాడుతున్న యువ నేస్తం సభ్యులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**యువనేస్తం అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పేడు మండలం రాజులపాలెం ఎస్టి కాలనీ లో చిందేపల్లి ఎస్టి కాలనీ,కిష్టగిరి ఎస్టి కాలనీ,రాజులపాలెం ఎస్టి కాలనీ,అముదూరు ఎస్టి కాలనీలో ఉన్న మహిళలతో సమావేశం జరిగిందని యువనేస్తం అసోసియేషన్ అధ్యక్షులు మునిశేఖర్ కార్యదర్శి జస్వంత్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజనులు అన్నీ రంగాలలో ముందుకు రావాలని కోరారు. గ్రామాలకు దూరంగా ఎస్టి కాలనీలు ఉన్నాయని వారికి ఉపాధి లేక చాలా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. గిరిజనులు ఐక్యమత్యంగా ఉండి సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు. తమ హక్కులను సాధించడానికై గిరిజనులలో రాజకీయ చైతన్యం రావాలని కోరారు .గిరిజనుల అభివృద్ధి కోసం యువనేస్తం అసోసియేషన్ ఎల్లప్పుడు కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కో ఆర్డినేటర్ లు అరుణ, నాగమణి, వాలంట్రీలు వెంకటేష్, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలి

### హాకీ ప్లేయర్ రజిని


బ్రౌచర్‌ను విడుదల చేస్తున్న దృశ్యం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**2036లో జరిగే ఒలంపిక్స్ లో రాష్ట్రానికి ఎక్కువ మెడల్స్ సాధించాలంటే క్రీడాకారులకు గ్రామీణ క్రీడల్లో ప్రోత్సాహం అందించాలని అది ప్లేయర్ ఒలంపియన్ రజిని అన్నారు. బుధవారం క్రీడా భారతి ఆంధ్రప్రదేశ్ వార్షిక మెంబర్షిప్ డ్రైవ్ ను శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాకీ ప్లేయర్ ఒలంపియన్ రజిని విచ్చేసి మెంబర్షిప్ డ్రైవ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం నుంచి ఒలంపిక్స్ వరకు వెళ్లడం నాకు చాలా గర్వంగా ఉందని తెలిపారు. క్రీడాకారులకు మెడల్ సాధించేందుకు క్రీడాభారతి ఆర్గనైజేషన్ తోడ్పాటును అందిస్తు రాష్ట్రంలోని క్రీడలకు, క్రీడాకారుల సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. ఈ నెంబర్ షిప్ ను క్రీడాకారులు నమోదు చేసుకుని క్రీడాభారతిలో భాగస్వామ్యంలో కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో క్రీడా అభివృద్ధి జరగాలంటే క్రీడా పరికరాలు ఖేలో ఇండియా ద్వారా వస్తాయని గుర్తు చేశారు. మెంబర్ షిప్ తన చేతుల మీద ఇవ్వడం చాలా అదృష్టంగా ఉందని, సుమారు వందమందికి అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడాభారతి రాష్ట్ర కార్యదర్శి ధనంజయ రెడ్డి, సంయుక్త కార్యదర్శి ఎం సురేందర్ రెడ్డి, జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి సయ్యద్ సాహెబ్, రాష్ట్ర లోక్రస్ ప్రెసిడెంట్ డాక్టర్ పి మునికృష్ణయ్య, ముని బాబు, మారుతి, జయరాం, షణ్ముగం, రెడ్డికిరణ్, మురళి, శ్రీను, సాయి సుమతి, గోపి పాల్గొన్నారు.

### ఓటు హక్కు పై అవగాహన

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్**:ఓటు హక్కు పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి,వచ్చే ఎన్నికల్లో ఓటును సద్వి నియోగం చేసుకోవాలని దిగువ సాంబయ్య పాళెం పంచాయతీ సెక్రటరి హరి బాబు తెలిపారు, బుధవారం గ్రామంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేసారు.గ్రామస్థులతో ర్యాలీ నిర్వహించారు. ఎద్యు కేషన్ అసిస్టెంట్ ఇంజినీర్ క్రిష్ణ మూర్తి, ఏ.ఎన్.ఎమ్.ఇందిర, ఆశావర్కర్ దుర్గ, పాఠశాల ఉపాధ్యాయులు జ్యోతి, బాలసుబ్రమణ్యం, లిఖిత్, సుకన్య, వంట ఏజెన్సీ పద్మ, ఆది లక్ష్మి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జగనన్న బస్సు యాత్రకు.. జన నీరాజనం...

- చంద్రగిరిలో జగన్ రోడ్ షోకు అపూర్వ ఆదరణ
- తన అభిమాన నేత కోసం 25వేల మంది నిరీక్షణ
- దామలచెరువు వద్ద వినూత్న రీతిలో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆత్మీయ స్వాగతం

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** జగనన్న బస్సు యాత్రకు చంద్రగిరి జనం నీరాజనాలు పలికారు. తమ అభిమాన నేత జగనన్న కోసం దామల చెరువు కూడలిలో 25వేల మంది గుమిగూడి జయహో జగనన్నా. అంటూ పెద్ద ఎత్తున నినదించారు. బుధవారం దామలచెరువుకు చేరుకున్న ముఖ్యమంత్రి జగన్" మేమంతా సిద్ధం " బస్సు యాత్రకు విశేష ఆదరణ లభించింది. ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పిలుపుతో ప్రభంజనంలా తరలివచ్చిన ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు జగనన్నకు సాదర స్వాగతం పలికారు. పాకాల మండలం పదిపుట్ల బైలు వద్ద మంగళ వాయిద్యాలు, కోలాటాలు, చెక్క భజనలతో పాటు ఐదు కిలోమీటర్ల మేర పచ్చటి అరటి చెట్లు, మామిడి తోరణాలతో బాణసంచా పేలుళ్లతో అబ్బురపరిచేలా స్వాగత ఏర్పాట్లు చేశారు. సీఎం జగన్ పదిపుట్ల బైలు హైస్కూల్ వద్దకు చేరుకోగానే ఒక్క సారిగా మహిళలు, యువత జై జగన్ అంటూ నినాదాలతో హోరెత్తించారు. మహిళలు గుమ్మడి కాయలతో దిష్టి తీయగా సీఎం జగన్ ప్రజలకు ఆత్మీయంగా అభివాదం చేస్తూ ముందుకు సాగారు. " మేమంతా సిద్ధం" బస్సులో ఎక్కిన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డిలను సీఎం జగన్ అభినందిస్తూ ఆత్మీయంగా పలకరించారు.. చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని తన పక్కన కూర్చోబెట్టుకున్న జగన్ ప్రజలు అందరికీ అభివాదం చేస్తూ ముందుకు సాగారు. గుండ్లగుట్టపల్లి వద్ద సెల్ఫీ కోసం ఓ మహిళ జగనన్నను అభ్యర్థించగా బస్సు దిగివచ్చి సెల్ఫీ ఇవ్వడంతో ఆమె ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. అనంతరం దామలచెరువు



కూడలికి చేరుకోక ముందే అశేషంగా తరలివచ్చిన ప్రజానీకాన్ని చూసిన సీఎం జగన్ బస్సు పైకి ఎక్కి ప్రజలకు అభివాదం చేశారు. సీఎం జగన్‌తో పాటు చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, ఎంపీ రెడ్డప్ప కూడా ప్రజలకు నమస్కారం చేస్తూ ఆశీర్వదించాలని అభ్యర్థించారు. దామల చెరువు కూడలిలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సంయుక్త ఆధ్వర్యంలో దాదాపు 45 క్రేన్ లను ఏర్పాటు చేసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రంగులతో కూడిన భారీ గజమాలలను వేసి అపూర్వ స్వాగతం పలికారు. జాతీయ రహదారి పొడువునా పార్టీ జెండాలు, తోరణాలతో నిండిపోవడం చూసిన జగన్ చాలా బాగా ఏర్పాట్లు చేశారంటూ అభినందించారు. చంద్రగిరికి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తరువాత చెవిరెడ్డి మోహిత్ రెడ్డి గొప్ప నాయకుడు అవుతాడని, ప్రజలను అక్కున చేర్చుకునే మనస్తత్వం కలిగిన వ్యక్తి అయినందుకు అత్యధిక మెజారిటీతో ఆశీర్వదించాలని సీఎం జగన్ అక్కడి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి జగన్ మాటలతో జై జగన్, జై మోహిత్ నినాదాలతో దామలచెరువు కూడలి దద్దరిల్లింది.

**జన సంద్రంగా దామలచెరువు...**

సీఎం బస్సు యాత్ర నియోజకవర్గంలోకి రాగానే దామల చెరువు జన సంద్రమైంది. అందరికంటే ముందు దామలచెరువు చేరుకున్న తుడా ఛైర్మన్ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి జగనన్న కోసం తరలివచ్చిన ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. ప్రజలు కూడా మోహిత్ రెడ్డిని ఆత్మీయంగా పలకరించారు. అంతకు ముందు మోహిత్ రెడ్డి "మేమంతా సిద్ధం" జెండాలను తమ వాహనాలకు స్వయంగా అతికించారు. ఎండ తీవ్రత నేపథ్యంలో ప్రజలకు ఎక్కడికక్కడ షామియానా ఏర్పాటు చేయడంతో పాటు మజ్జిగ, నీటి బాటిళ్లను అందజేశారు. ఉదయం నుంచి సాయంత్రం 3 గంటల వరకు నిరంతరాయంగా భోజన ఏర్పాట్లు చేశారు.




సమావేశంలో మాట్లాడుతున్న తెలుగుదేశం నాయకులు

## జగన్‌మోహన్‌రెడ్డికి ఓట్లు అడిగే అర్హత లేదు

- టీడీపీ రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర కుమార్

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి ప్రజలను ఓట్లు అడిగే అర్హత లేదని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర కుమార్ తెలిపారు. బుధవారం నగరంలోని స్థానిక జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో బుధవారం నిర్వహించిన మేమంతా సిద్ధం కార్యక్రమంలో బాగంగా నియోజకవర్గం లోని ప్రజలు, జిల్లా ప్రజలు కాకుండా కడప ఇతర జిల్లాల నుంచి ప్రజలను తరలించడానికి దాదాపు వెయ్యి ఆర్టీసీ,ఇతర విద్యాసంస్థలు, ప్రవేట్ వాహనాల ద్వారా ప్రజలను తరలించారని, వారికి కనీస వసతులు చూపించలేకపోవడం దారుణమని అన్నారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ మాట్లాడుతూ సామాజిక పెన్షన్లు సకాలంలో అందించడంలో పూర్తిగా వైఫల్యం చెందారని, నిధుల కొరతతో చెల్లించలేక తెలుగుదేశం పార్టీ నాయకుల పై నిందలు వేయడం సబబు కాదన్నారు. ఈ మీడియా సమావేశంలో కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, తెలుగుదేశం నాయకులు త్రిమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## శిశువుల పరిరక్షణే తల్లిపాలనిధి లక్ష్యం

### పలువురు వైద్య అధికారులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తల్లిపాలు నోచుకోక పౌష్టికాహార లోపంతో మరణిస్తున్న శిశువుల ప్రాణాలు పరిరక్షణే తల్లిపాల నిధి లక్ష్యమని ప్రసూతి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పార్థసారధి రెడ్డి తెలిపారు. ఎస్ వి వైద్య కళాశాల, ప్రసూతి ఆసుపత్రిలో తిరుపతి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రసూతి వైద్యశాలలో తల్లిపాలు నిధి బ్యాంక్ ను రోటరీ క్లబ్ సభ్యులు, ఎస్‌వి వైద్య కళాశాల ప్రిన్సిపాల్, డాక్టర్ చంద్రశేఖరన్, రుయా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ జి.రవి ప్రభ, ప్రసూతి ఆసుపత్రి సూపరిటెండెంట్, డాక్టర్ పార్థసారధి రెడ్డిలు ప్రారంభించారు. ఎస్వీ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ హ్యూమన్ మిల్క్ బ్యాంక్ (తల్లిపాల నిధి) అంటే ఏమిటి? ఒక మహిళ తమ బిడ్డకు ఇవ్వగా మిగిలిన పాలను, స్వచ్ఛందంగా దానం ఇవ్వడానికి ముందుకు వచ్చే ఆరోగ్యకరమైన తల్లులు దగ్గర నుంచి పాలను సేకరించి, సమగ్రంగా అన్ని పరీక్షలు నిర్వహించి, భద్రపరిచి, అవసరమైన చిన్నారులకు అందజేస్తామన్నారు. ప్రసూతి ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ పార్థసారధి రెడ్డి, మాట్లాడుతూ తల్లిపాలకు కుల, మత, వర్ణ, వర్గ పేద ధనిక భేదాలు లేవుఅని, ఆరోగ్యకరమైన ఏ తల్లి ఇచ్చిన పాలనైనా ఏ బిడ్డకైనా పట్టవచ్చు అనే నినాదంతో రాయలసీమలోనే మొట్టమొదటిసారిగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోటరీ క్లబ్ వారి సహాయార్థంతో ప్రారంభించినట్లు తెలిపారు. కావున చిన్నపిల్లల తల్లులు, ఈ గొప్ప అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని తెలిపారు. రుయా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ జి.రవి ప్రభ మాట్లాడుతూ దాతల నుండి పాలు రెండు విధాలుగా సేకరిస్తారని, దాత ఇంటి నుండి, అలాగే మిల్క్ బ్యాంకు యూనిట్ నుంచి సేకరించి శిశువులకు అందజేయడమే తల్లిపాలు నిధి లక్ష్యమని తెలిపారు. ప్రతి తల్లి బ్రెస్ట్ పంపు ద్వారా 30 నుంచి 40 మిల్లీ లీటర్ల వరకు పాలు ఇవ్వచ్చుని, దాతలు తమ సమ్మతిని తెలియజేసే దరఖాస్తును ఆధార్ కార్డు ఆధారిత చిరునామా ఇవ్వవలసి ఉంటుంద న్నారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఆహ్వానితులుగా వచ్చిన డాక్టర్ సంతోష్ కుమార్, సుశాన హెల్త్ ఫౌండేషన్, నేషనల్ మెడికల్ కమిషన్ మెంబర్ మాట్లాడుతూ ఒక తల్లిగా మీ పాలు ఇంకో బిడ్డకు ప్రాణం పోస్తుంటే ఆ సంతోషం వెలకట్టలేనిదన్నారు. తల్లిపాలు అందుబాటులో లేని పిల్లలను కాపాడుకుందాం తల్లిపాలు దానం చేసి మరో శిశువుకు ప్రాణాన్ని నిలపవచ్చు అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకుపోవాల్సిన ఎంతైనా అవసరం ఉందని తెలిపారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీహరి మాట్లాడుతూ తిరుపతి రోటరీ క్లబ్ కు కృతజ్ఞతలు తెలుపుతూ పాలను దానం చేయటం వల్ల తల్లులకు ఎన్నో లాభాలు ఉన్నాయని, రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశాలు బాగా తగ్గుతాయి, ప్రొలాక్టిన్ హార్మోన్ ఉత్పత్తియ్యే కుటుంబ నియంత్రణకు సహకరిస్తుందన్నారు. పాలను బిడ్డలకు ఎక్కువ కాలం ఇవ్వడం వలన నెలసరి రాకుండా వాయిదా పడి రక్తస్రావయం నష్టం నివారింపబడుతుందన్నారు. తమ పాలను దానం చేసి పొత్తిళ్లలోని పిల్లలను కాపాడటం తమకు ఆనందాన్నిస్తుందని తల్లులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ మాజీ డైరెక్టర్ డాక్టర్ వెంగమ్మ, డాక్టర్ కృష్ణ ప్రశాంతి, డాక్టర్ రోజారమణి, డాక్టర్ శ్రీనివాసరావు, సీనియర్ ప్రిడియాటీషన్ సరితా చౌదరి కలకత్తా, డాక్టర్ శ్రీనాథ్ మణికంఠ సీనియర్ కన్సల్టెంట్ నియో నేటాలజీ బెంగళూరు, ప్రసూతి వైద్య విభాగాధిపతి డాక్టర్ ప్రమీల, చిన్నపిల్లల విభాగాధిపతి డాక్టర్ మనోహర్, చిన్నపిల్లల విభాగ ప్రొఫెసర్ డాక్టర్ ఏఎస్ కిరీటి, తిరుపతి రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ పని రాజ్ కుమార్, సెక్రటరీ రోటరీ క్లబ్ రవికుమార్, చైర్మన్ దామోదరం, కో చైర్మన్ హేమచంద్ర, తిరుపతి రోటరీ క్లబ్ డైరెక్టర్ కమ్యూనిటీ సర్వీసెస్ పురుషోత్తం రెడ్డి, రోటరీ క్లబ్ సిబ్బంది, ఎస్వీ వైద్య కళాశాల, రుయా ఆసుపత్రి, ప్రసూతి ఆసుపత్రి, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఎస్ వి వైద్య కళాశాల పిఆర్వో వీర కిరణ్ పాల్గొన్నారు.





## సీఎం జగన్ సమక్షంలో వైసిపిలో చేరిన మాజీ సర్పంచ్



**కుప్పం, మేజర్‌న్యూస్:** పూతలపట్టులో బుధవారం జరిగిన మేమంతా సిద్ధం బస్సు యాత్రలో సీఎం జగన్ సమక్షంలో కుప్పం మున్సిపాలిటీలోని లక్ష్మీపురం చెందిన మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి, తిరుపతి గంగమ్మ గుడి మాజీ డైరెక్టర్ దేవరాజు, శంకర్ లు వైసిపిలో చేరారు. కుప్పంలో భరత్‌ను ఎమ్మెల్యేగా గెలిపించ డానికి కృషి చేయాలని జగన్ వారికి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ భరత్, రెస్కో చైర్మన్ సెందిల్ కుమార్, కౌన్సిలర్ మణి పాల్గొన్నారు.

## నేటి నుంచి సచివాలయాల్లో పెన్షన్లు పంపిణీ

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని అన్ని సచివాలయాలల్లో ఈ రోజు నుంచి పెన్షన్ల పంపిణీ జరుగుతుంది. ఏపీలో అసెంబ్లీ ఎన్నికలు ఉండటం. ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో పెన్షన్ల పంపిణీపై ఇన్నిరోజులు సస్పెన్స్ నెలకొంది. అయితే ఇప్పుడు రెండు విధానాల్లో పెన్షన్ల పంపిణీ చేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ద్వారా పెన్షన్ల పంపిణీ చేయాలని నిర్ణయించింది. వయసు పైబడిన వృద్ధులు, దివ్యాంగులకు ఇంటికి వెళ్లి పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఏప్రిల్ 6లోపు పెన్షన్ల పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలని ఉత్తర్వులు జారీ చేసింది. వలంటీర్లను పెన్షన్ల పంపిణీలో వాడుకోరాదని ఎన్నికల సంఘం చెప్పడంతో సిబ్బంది కొరతతో రెండు కేటగిరీలుగా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం చేపడుతున్నారు. దివ్యాంగులు, తీవ్ర అనారోగ్యంతో బాధపడు తున్న వారికి ఇంటి దగ్గరకే పెన్షన్ తీసుకెళ్లి ఇవ్వనున్నారు. ఇక మిగతా వారికి గ్రామ, వార్డు సచివాలయాల్లో పంపిణీ చేస్తున్నారు. ఉదయం 9 నుంచి రాత్రి 7 గంటల వరకు పెన్షన్ కోసం సచివాలయాలు పనిచేయనున్నాయి. ఇందులో భాగంగా నేడు మద్యాహ్నం నుంచి మండలంలోని ప్రతి సచివాలయంలో పెన్షన్లు పంపిణీ చేస్తారు.

## సచివాలయం వద్ద పింఛన్లు పంపిణీ



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మండల కేంద్రంలో ఉన్న సచివాలయంలో ప్రభుత్వం అందించిన పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది నిర్వహించారు. బుధవారం సాయంత్రం నుంచి సచివాలయం వద్ద లబ్ధిదారులకి ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రతి ఒక్కరికీ అందించాలని ఎంపీడీవో లోకనాథ్ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అందిస్తున్న పింఛన్ కార్యక్రమం ప్రతి ఒక్కరికి లబ్ధిదారులకి అందించాల్సిన బాధ్యత సచివాలయ సిబ్బందిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పిఒపి లక్ష్మీపతి, ఈవో మణి సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిశీలన



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలో నందుగల సమస్య ఆత్మక పోలింగ్ కేంద్రాలను బుధవారం చంద్రగిరి నియోజకవర్గ అధికారి, డివిజనల్ అధికారి పరిశీలించారు. ప్రతి పోలింగ్ స్టేషన్ నందు ఉండవలసిన కనీస చదిపాయాలు ర్యాంప్, తాగునీరు, ఎలక్ట్రిసిటీ, మరుగుదొడ్లు, ఫర్నిచర్ మొదలగునవి ఉండేలా చర్యలు తీసుకోవాలని బిఎల్ఓలకు ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు 14-4 -2024 వరకు అర్హత కలిగిన వారికి ఓటు హక్కు కల్పించవలసినదిగాను, బూత్లు లెవెల్ అవేర్నెస్ గ్రూప్స్ సహకారంతో పోలింగ్ స్టేషన్ పరిధిలో ఎస్వీఈఈ పి కార్యక్రమాలు చేసి ప్రతి ఓటరు ఓటింగ్ కార్యక్రమా లు పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలని బిఎల్ వాళ్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ ఉషారాణి, ఆర్ఐ కృష్ణమ్మ, సూపర్‌వైజర్లు సంబంధిత బిఎల్వోలు, విఆర్వోలు పాల్గొన్నారు.

## సిద్ధం బహిరంగ సభను విజయవంతం చేయండి



**ఓజిలి మేజర్‌న్యూస్:** సూళ్ళూరుపేట నియోజక వర్గ శాసన సభ్యులు కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యంలో రేపు-గురువారం నాయుడుపేట తుమ్మూరు హైవే పక్కన జరిగే "మేమంతా సిద్ధం"బహిరంగ సభను విజయ వంతం చేయాలని మండల కన్వీనర్ పాదర్తి హరినాథ్ రెడ్డి ఓజిలి మండల ప్రజలకుపిలుపు నిచ్చారు. పేదలకు పెత్తందారు లకు మధ్య జరిగే యుద్ధంలో పేదల పక్షాన నిలబడే ప్రియతమ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రజలు అందరు అండగా నిలబడాలని,2024 జరిగే ఎన్ని కల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి సంజీవయ్యను ఎమ్మెల్యేగా, జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవాలని ఆయన ఆకాంక్షిం చారు.మండలంలోని, జెడ్పిటిసి, ఎంపీపీ, ఎంపీటీసీలు సర్పంచు లు, సొసైటీ అధ్యక్షులు, జె.సి.ఎస్ కన్వీనర్లు, వైసీపీ నాయకులు సచి వాలయ, కన్వీనర్లు, గృహసారధులు, ప్రజా ప్రతినిధులు, వైసీపీకార్య కర్తలు, అభిమానులు, పాల్గొని మేమంతా సిద్ధం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# సీఎంకు ఘన స్వాగతం పలుకుదాం



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డికి మేమంతా సిద్ధం సభకు రేణిగుంట నుండి నాయుడుపేటకు విచేస్తున్న సందర్భంగా మండలంలోని చిల్లకూరు గ్రామంలో వైసీపీ నాయకులు భారీ ఎత్తున తరలి వచ్చి ఘనస్వాగతం పలకాలని ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.సూళ్లూరుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యంలో నాయుడుపేట తుమ్మూరు హైవే పక్కన గురువారం జరిగే మేమంతా సిద్ధం బహిరంగ సభను విజయ వంతం చేయాలని ఎన్డీసీసీబి చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి పెళ్లకూరు మండల వైఎస్ఆర్పి నాయకులకు కార్యకర్తలకు అభిమానులు మహిళలకు ప్రజలకు పిలుపు నిచ్చారు. పేదలకు పెత్తందారులకు మధ్య జరిగే యుద్ధంలో పేదల పక్షాన నిలబడే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రజలు అందరు అండగా నిలబడాలని, దగ్గర్లో జరగబోవు ఎన్ని కల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి సూళ్లూరుపేట నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిలివేటి సంజీవయ్యను ఎమ్మెల్యేగా గెలిపించుకొని, జగన్మోహన్ రెడ్డిని ఆంధ్రప్రదేశ్‌కి ముఖ్యమంత్రిని చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని వైకాపా ఎంపీపీ, జడ్పిటిసి, మండల కన్వీనర్, వైసీపీ నాయకులు, సచివాలయ కన్వీనర్లు,గృహసారథులు, ప్రజా ప్రతినిధులు, వైసీపీకార్యకర్తలు, అభిమానులు, మహిళలు యువత పాల్గొని మేమంతా సిద్ధం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

# పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

### - జిల్లా టాస్క్ ఫోర్స్ డిపిఎంఓ శ్రీనివాసరావు

**కోట, మేజర్‌న్యూస్:** పౌష్టిక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం




లభిస్తుందని జిల్లా టాస్క్ ఫోర్స్ డీపీఎంఓ శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం కోట మండల పరిధిలోని వెంకన్నపాలెం సచివాలయాన్ని ఆయన ఆకస్మికంగాసందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, పిల్లలు ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా, పగడ్బందీగా పౌష్టికాహారాన్ని అందిస్తుంద న్నారు. ఈ పౌష్టికాహారాన్ని గర్భిణీలు బాలింతలు పిల్లలు తీసుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందన్నారు. రక్తహీనత నివారణకు ఈ పౌష్టికాహారం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అంగన్వాడీలో అందించే పౌష్టికాహారం అత్యంత పోషక విలువలతో కూడిన, శ్రేష్టమైనదని వారు పేర్కొన్నారు. పౌష్టికాహారంపై సచివాలయ సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్టాటిస్టికల్ ఆఫీసర్ నాగేంద్ర కుమార్, డిపిఓపి ప్రకాష్, సిహెచ్ఎస్వో ఏ బేబీ రాణి, వెంకన్న పాలెం సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడమే లక్ష్యం

### - ఎమ్మెల్యే అభ్యర్థి టిక్కీ రాయల్



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** మాజీ దేశ ప్రధాని రాజీవ్ గాంధీ తనయుడు, రాహుల్ గాంధీని దేశ ప్రధాని చేయడమే లక్ష్యంగా ప్రతి కాంగ్రెస్ నాయకుడు, కార్య కర్త రానున్న సార్వత్రిక ఎన్నికలలో పోరాటం చేస్తామని చిత్తూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి టిక్కీ రాయల్ పేర్కొన్నారు. బుధవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ త్వరలో ఇంటింటా సౌభాగ్యం కార్యక్రమం ద్వారా ప్రజల ముందుకు వస్తానని, తనకు ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలియజేశారు. గతంలో 2019వ సంవత్సరంలో చిత్తూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేశానన్నారు. 2024లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని ఇండియా కూటమిలోని సిపిఐ సిపిఎం అన్ని పార్టీలతో కలిసి ఇంటింటా ప్రచారం చేపడతానన్నారు. ఈ సార్వత్రిక ఎన్నికలలో చిత్తూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తనకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించాలని కోరారు.

# నాసా పోటీల్లో నారాయణకు మెన్షన్ అవార్డు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** అమెరికాలోని నాసా ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్ట్‌లో తిరుపతి న్యూ బాలాజీ కాలనీలోని ఏబీపీ క్యాంపస్ నారాయణ స్కూల్ విద్యార్థులు పాల్గొని మిషన్ స్పైడర్ హానర్ బుల్ మెన్షన్ అవార్డును గెలుపొందారు. ఈ మేరకు బుధవారం మెన్షన్ అవార్డు సాధించిన విద్యార్థులను అభినందిస్తూ పాఠశాల ఏజిఎం కిషోర్, ఆర్ఐ వసంత్ మాట్లాడారు. దేశ భవిష్యత్తుకు పునాదులుగా ఉన్న యువతలో స్పేస్ టెక్నాలజీ పై అవగాహన కల్పించాలన్నారు. తద్వారా మానవాళికి ఉపయోగపడే సాంకేతిక అవసరాలను ప్రజలకు ఉపయోగపడి శాస్త్రవేత్తలుగా ఎదుగుతారన్నారు. విద్యార్థి దశ నుంచి వారిలో సృజనాత్మకతను వెలికి తీయడమే నారాయణ సంస్థల లక్ష్యం అని తెలిపారు. రాష్ట్రంలో మొత్తం 11 ప్రాజెక్టులు సెలెక్ట్ కాగా అందులో రెండు ప్రాజెక్టులు తిరుపతి జిల్లాకే దక్కాయని, ఆ రెండు ప్రాజెక్టులు నారాయణ ఏబీపి క్యాంపస్, నగిరి నారాయణ బ్రాంచి రెండు పాఠశాలలకు రావడం విశేషం అని తెలిపారు. ఈ సందర్భంగా అవార్డులు సాధించిన విద్యార్థులను అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ షాహిద్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## సత్తా చాటిన సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాల విద్యార్థులు



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** చెన్నైకు చెందిన ఓ మెగా హెల్త్ కేర్ సంస్థ వెంకట్రామాపురం సమీపంలోని సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాలలో బుధవారం నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో 78 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎం నిరంజన్ బాబు తెలిపారు. బుధవారం నిర్వహించిన ఎంపికలో బి ఫార్మసీ, డి ఫార్మసీ, ఎం ఫార్మసీ విభాగాలకు చెందిన 110 మంది విద్యార్థులు ఈ ఎంపికలో పాల్గొన్నారు. ఓ మెగా హెల్త్ కేర్ తరపున విజయం శేఖర్, వరుణ్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు రాత పరీక్ష ,సాంకేతిక పరీక్ష,వ్యక్తిత్వ పరీక్ష అనే మూడు విడతల్లో అభ్యర్థులను వడపోసి ఎంపిక నిర్వహించారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు వార్షిక వేతనంగా 2,35,000 ఓ మెగా హెల్త్ కేర్ సమస్త అందజేసినట్లు కంపెనీ ప్రతినిధులు తెలిపారు. విజేతలను, వారికి శిక్షణ ఇచ్చిన అధ్యాపక బృందాన్ని కళాశాల కరస్పాండెంట్ ఎం సుమలత అభినందించారు.

## పెన్షన్ అందక పండుటాకులు పడిగాపులు



**కోట, మేజర్‌న్యూస్:** మండలంలోని అన్ని సచివాలయాలలో పెన్షన్ అందక పండు టాకు లు పడిగాపులు కాస్తున్నారు. మూడవ తేదీ పెన్షన్ అందజేస్తామని చెప్పినప్పటికీ పెన్షన్ అందకపోవడంతో వృద్ధులు, వికలాంగులు, వితంతువులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండుటెండలో పెన్షన్ లబ్ధిదారులు పడుతున్న బాధలు వర్ణనాతీతం. వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో వాలంటీర్లు ఒకటవ తేదీ పెట్టగానే ఇంటి దగ్గరకు వచ్చి చిరునవ్వుతో పెన్షన్ ఇచ్చే వారన్నారు. ప్రస్తుతం అలాంటి పరిస్థితి లేకుండా చేశారన్నారు. ఇప్పుడు మమ్ములను సచివాలయం దగ్గరకు వచ్చి పెన్షన్ తీసుకోమని చెప్పడం మమ్మల్ని ఇబ్బంది పెట్టడమే అని వాపోతున్నారు. పింఛన్ కోసం సాయంత్రం వరకు ఎదురుచూసిన వృద్ధులకు నిరాశ తప్ప లేదు. మరలా పాత రోజులు వస్తాయేమోనని గుర్తు చేసుకుంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పించను ఇళ్ల దగ్గరకు రానివ్వకుండా చేసిన ,చేపించిన వారికి మా ఉసురు తగలక మానదని శాపనార్థాలు పెడుతున్నారు.

## సిద్ధం సభకు వెళ్లిన మండల నాయకులు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** పూతలపట్టు నియోజకవర్గంలో జరిగిన సిద్ధం సభకు కార్వేటి నగరం మండలం నుంచి వైఎస్ఆర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మండల వైఎస్ఆర్ పార్టీ కన్వీనర్ శేఖర్ రాజు, ఎంపీపీ లతా బాలాజీ, స్థానిక సర్పంచ్ ధనంజయ్ వర్మ మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమ దిశగా ప్రభుత్వం పని చేస్తుందని, సంక్షేమ పథకాలు తిరిగి అమలు కావాలంటే వైఎస్ జగన్మోహన్రెడ్డిని ముఖ్యమంత్రి చేయాలని కార్యకర్తలకు సూచించారు. గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ వైయస్సార్ పార్టీ అభ్యర్థి కృపాలక్ష్మిని అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని సూచించారు. మండలం నుంచి 20 ఆర్టీసీ బస్సులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో పాల్గొన్న మాజీ ఎంపీ, నటి జయప్రద



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని మాజీ ఎంపీ, నటి జయప్రద దర్శించుకున్నారు. బుధవారం ఉదయం విఐపీ విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు పట్టువస్త్రంతో సత్కరించి శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపల మాజీ ఎంపీ, నటి జయప్రద మీడియాతో మాట్లాడుతూ ప్రతి ఏడాది నా పుట్టినరోజు సందర్భంగా స్వామి వారిని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ప్రజలు, రైతులు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్ననని అన్నారు. ప్రస్తుతం భారతీయ జనతా పార్టీలో ఉన్నని తెలిపిన ఆమె ఆంధ్రప్రదేశ్ బిడ్డగా ఇక్కడ అవకాశం వస్తే కచ్చితంగా పోటీచేస్తాని తెలియజేశారు. మోదీ, నడ్డా నిర్ణయం మేరకు నడుచుకుంటానని అన్నారు. ఎవరైతే రాజధాని తీసుకు రాగలరో, ఎవరైతే యువకులకు ఉద్యోగం, మహిళలకు రక్షణ కల్పించే వారే అధికారంలోకి రావాలని కోరుకున్నట్లు తెలిపారు. మూడవ సారి దేశంలో మోదీ ప్రభుత్వం అధికారంలోకి రావాలని నాకు పవన్ కళ్యాణ్, బాలకృష్ణ అంటే చాలా ఇష్టమన్నారు. మోదీ, చంద్రబాబు అంటే చాలా గౌరవం ఉందన్నారు. పిలిస్తే స్టార్ క్యాంపెయినర్ గా ప్రచారం చేస్తానని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో వాక్ దానం చేయడం ఒక్క జయప్రద చాలదని వెల్లడించారు.

## శ్రీవారి సేవలో పాల్గొన్న మాగుంట శ్రీనివాసులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** ఎంపీ మాగుంట శ్రీనివాసులు తిరుమల శ్రీవారిని దర్శించు కున్నారు. బుధవారం ఉదయం విఐపీ విరామ సమయంలో స్వామి వారి సేవలో కుటుంబ సభ్యులతో పాల్గొని మొక్కులు చెల్లించు కున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు పట్టువ స్త్రంతో సత్కరించి శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.



# తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

### - కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బివిఎం శివశంకర్



**పలమనేరు మేజర్‌న్యూస్:** వైయస్సార్ సర్కుల్ వద్ద ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన బివిఎం శివ శంకర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నేనుమీ నల్లగుట్లపల్లెవాసినినేను పలమనేరు కాంగ్రెస్ పార్టీఅభ్యర్థిబి.వి.ఎం శివశంకర్ నియోజకవర్గ ప్రజలందరి ఆశీస్సులు అందించాలనికోరారు. అదేవిధంగా పలమనేరు నియోజకవర్గంలో ఉన్న పట్టణ గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు నీటి సమస్య శాశ్వతంగా పరిష్కరిస్తానన్నారు. టిడిపి వైసిపి ప్రభుత్వ పాలనలో ప్రజలకు ఏమి మేలు చేశారనిఆయన ప్రశ్నించారు. అదేవిధంగా పలమనేరుకు మంత్రిగా ఉన్న అమర్నాథ్ రెడ్డి ఒక్క పరిశ్రమ అయినా తీసుకొచ్చారా అని ప్రశ్నించారు. అదేవిధంగా పలమనేరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వెంకటే గౌడ్ గ్రామీణ ప్రాంతాలలో రోడ్లు, డ్రైనేజీ, అద్వాన స్థితిగా ఉన్నాయని ఆయన ప్రశ్నించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి గ్రూపు రాజకీయాలు లేవని తాను అందరిని కలుపుకొని వెళతానని తెలిపారు. ముఖ్యంగా ఏఐసీసీ మెంబర్ పార్థసారధి రెడ్డి వద్దకు వెళ్లిఅన్న ఆశీర్వాదం తీసుకుంటానన్నారు. కర్ణాటక,తెలంగాణ రాష్ట్రాలలోని ప్రజలు ఏ విధంగా కాంగ్రెస్ పార్టీని గెలిపించారో అదేవిధంగా పలమనేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి స్థానికుడు బి.వి.ఎం శివశంకర్ గెలిపించాలని ఆయన కోరారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి, ఎమ్మెల్యే వెంకటటే గౌడ ఆశీస్సులు తనకు మెండుగా ఉన్నాయన్నారు. అనంతరం ఈ ప్రాంతంలో ఉపాధి హామీ పనులు చేపట్టిప్రజలకు నిరంతరం పనులు కల్పిస్తానన్నారు. అదేవిధంగా తన సొంత నిధులతో త్రాగునీటి సమస్య తలెత్తకుండా పరిష్కరిస్తానన్నారు. ప్రధానంగా ఈ ప్రాంతంలో రైతులు ఎదుర్కొంటున్న ఏనుగుల సమస్యను కూడా తాము అధికారంలోకి వస్తే పరిష్కరిస్తామన్నారు. ప్రధానంగాపట్టణంలో ఉన్న సమస్యలను ఏ రాజకీయ పార్టీ నాయకులకు కూడా పట్టించుకోకుండా వదిలేసారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. రైతులకు రుణమాఫీ చేస్తామన్నారు. పిల్లలకు ఎల్కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య అందిస్తామన్నారు. వృద్ధులకు పింఛన్ 4వేలు అందిస్తామన్నారు. వికలాంగులకు 6వేలు పింఛన్ అందిస్తామన్నారు. అనంతరం బాణాసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఫైరోజ్, సుధాకర్, దొరస్వామి, మణి, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## మనిషి కోసం మనిషి తయారు చేసుకున్న మేధస్సు ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్

### - ప్రొ. నాగరాజు రామారావు

**చంద్రగిరి, మేజర్ న్యూస్:** మనిషి కోసం మనిషి తయారు చేసుకున్న మేధస్సు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అని ప్రొఫెసర్ నాగరాజు రామారావు అన్నారు. సోమవారం మంగళవారంలో మోహన్‌బాబు విశ్వవిద్యాలయం (ఎంబీయు)లో "ఆర్టిఫిషియల్ ఇంటెల్దె, ఇంటెలిజెన్స్,



బయోమెడికల్ సిగ్నల్ ప్రాసెసింగ్, కంప్యూటింగ్ అండ్ డేటా సిస్టమ్స్(ఎన్‌సిఎబిసిడి) -2024 "అను జాతీయ సదస్సును నిర్వహించారు. ఈ సమావేశానికి బ్యాంకాక్ కు చెందిన తాయి గ్రీన్ పవర్ సొల్యూషన్ సంస్థ ప్రతినిధులు అయిన కందస్వామి మరు- గేసన్, పెనసన డేవిడ్, ఐఐటిడిఎం కాంచిపురం కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం సంభం- దించిన డా. నూర్ మహమ్మద్ ముఖ్య అతిధులుగా వ్యవహరించారు. ఈ సదస్సులో 270 మంది అధ్యాపకులు, విద్యార్థులు తమ పరిశోధన వ్యాసాలను సమర్పించి చర్చించారు. ఈ సదస్సుకులో ఉపకులపతి ప్రొ. నాగరాజు రామారావు, రిజిస్ట్రార్ డా. సారధి, డేన్ ఇంజనీరింగ్ ప్రొ. బి.యమ్ సతీశ్, విభాగా ధిపతి ప్రొవిజయ్ కిషోర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ మనిషి కోసం మనిషి, తయారు చేసుకున్న మేదస్సు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అంటారని, ఒక వస్తువు అయినా సేవ అయినా కృత్రిమ మేధస్సు జతచేస్తే దాని విలువ పెరుగుతుందన్నారు. అలాగే కృత్రిమ మేధ విద్యను మరింత సమర్థవంతంగా చేయగలదని చెప్పారు తెలిపారు.

## జగనన్నతోనే సంక్షేమం, అభివృద్ధి

### జడ్పిటిసి గుంటమడుగు రవీంద్ర రాజు



**ఓజిలి మేజర్‌న్యూస్:** "జగనన్న ద్వారానే సుపరిపాలన సంక్షేమం అభివృద్ధి సాధ్యమవుతుందని జడ్పిటి, వైకాపా సీనియర్ నేత గుంటమడుగు రవీంద్ర రాజు తెలి పారు." "రేపు గురువారం నాయుడుపేటలో జరిగే మే మంతా సిద్ధం భారీ బహిరంగ సభకు ఓజిలి మండలం లోని అన్ని గ్రామాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్త లు, వైఎస్సార్ అభిమానులు, ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని జడ్పిటిసి సభ్యులు, వైకాపా సీనియర్ నేత గుంటమడుగు రవీంద్ర రాజు అన్నారు." "బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల సమాయత్తంలో భాగంగా ప్రజలతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి మమేకమవుతూ ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరిస్తూ ప్రజల మద్దతు ను కూడగడుతున్నారన్నారు. ఈ క్రమంలో మేమంతా సిద్ధం ద్వారా బస్సు యాత్రను రేపు గురువారం నాయుడుపేటలో మేమంతా సిద్ధం భారీ బహిరంగ సభను సీఎం జగన్ మోహన్ రెడ్డి రానున్నట్లు తెలిపారు. గురువారం మధ్యాహ్నం నాయుడు పేటకు బస్సు యాత్ర ద్వారా చేరుకుని తుమ్మూరులో నిర్వహించే భారీ బహిరంగ సభ ప్రాంతానికి ముఖ్యమంత్రి చేరుకుంటారన్నారు. పెత్తందార్లకు మధ్య జరుగుతున్న యుద్ధంలో పేదల పక్షాన నిలబడిన తనపై జరుగుతున్న కుట్రలను ఎదిరిస్తున్నారు. "పేదలకు మంచి జరుగుతుంటే చంద్రబాబు నాయుడు ఓర్వలేక పోతున్నారన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితో పాటు సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య నుడా ప్రజలు ఆశీర్వదించాలని అత్యధిక మెజార్టీతో గెలిపి సులూరుపేట నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు."



## జగనన్న ప్రభుత్వాన్ని ఆదరించండి

**సోమల, మేజర్‌న్యూస్:** సంక్షేమం అభివృద్ధి ప్రధాత ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆదరించాలని మాజీ ఎంపీపీ ఝాన్సీలక్ష్మీ కోరారు.బుధవారం మండలం లోని నంజంపేటలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్య కర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను అందజేసి వారి ఆర్థికాభివృద్ధికి చేయూత ఇచ్చిన ఘనత సీఎం జగనన్నకే దక్కుతుందన్నారు. ప్రభుత్వం ఐదేళ్ల పాలన అందజేసిన సంక్షేమ పథకాలు భవిష్యత్తులో కూడా కొనసాగాలంటే మళ్లీ వైఎస్సార్ సీపీని ఆదరించాలని కోరారు.పుంగనూరు నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ప్రస్తుత రాష్ట్ర మంత్రి,నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,సిట్టింగ్ ఎంపీ రాజంపేట పార్లమెంట్ (ఎంపీ) అభ్యర్థిగా పోటీ చేస్తున్న పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ముబారక్, నంజంపేట ఉన్నత పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ రస్నా,మైనారిటీ నేత అతావుల్లా తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనలకు లోబడే కార్యక్రమాల నిర్వహణ

## - జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** జాతీయ నాయకుల జయంతి కార్యక్రమాలను ఎన్నికల నిబంధనలకు లోబడి నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్లోని సమావేశపు మందిరంలో ఈనెల 5 నిర్వహించనున్న బాబు జగ్జీవన్ రామ్ జయంతి, ఏప్రిల్ 14న నిర్వహించాల్సిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాలకు సంబంధించి దళిత సంఘాల నేతలతో సమావేశం నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా మోడల్ కోడ్ అమలులో ఉందని ఈ కోడ్ నిబంధనలకు లోబడి జయంతి కార్యక్రమాలు నిర్వహించబడతాయని అన్నారు.


అధికారులకు దిశా నిర్దేశం చేస్తున్న జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్

సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగే జాతీయ నేతల జయంతికి సంబంధించి గతంలో లాగానే నిర్వహించాలని దళిత సంఘాల నేతలు కోరారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఇటువంటి రాజకీయ ప్రసంగాలకు అవకాశం లేకుండా నిర్వహించాలనన్నారు. 5 తేదీన బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని చిత్తూరు గంగినేని చెరువు వద్ద గల విగ్రహం వద్ద నిర్వహించి కొంతదూరం ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని ఈనెల 14న చిత్తూరులోని దర్గా సర్కిల్‌లో గల విగ్రహం వద్ద నిర్వహించడం జరుగుతుందని, అధికారుల ప్రసంగాల అనంతరం ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని వివరించారు. ఎట్టి పరిస్థితులలోనూ మోడల్ కోడ్ పరిధిని దాటి ఈ కార్యక్రమాలు నిర్వహించకూడదన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ పుల్లయ్య, జెడి సోషల్ వెల్ఫేర్ రాజ్యలక్ష్మి దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# అందరికీ పెన్షన్లు అందిస్తాం..

## ఇంఛార్జి కలెక్టర్ ధ్యానచంద్ర



**తిరుపతి మేజర్‌న్యూస్:** సామాజిక పింఛన్లు అందరికీ అందజేస్తామని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఇంఛార్జి కలెక్టర్ ధ్యానచంద్ర హెచ్‌ఎం బుధవారం తెలిపారు. తిరుపతి జిల్లాలో ఏప్రిల్ మాసంకుగాను 2,71,477 మందికి విడుదలైన సామాజిక భద్రత పెన్షన్లలో నేడు ఏప్రిల్ మూడవ తేదీ సాయంత్రం 7 గంటల వరకు 1,16,958 మందికి రూ. 35,40,64,000 పంపిణీ చేశామని తెలిపారు. 43.08 శాతం మందికి అందించామని పేర్కొన్నారు. మరో రెండు రోజుల్లో దాదాపుగా అందరికీ అందజేస్తామని అన్నారు. ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో నడవలేని వారు, ఆరోగ్యం సరిలేని వారు ఇంటి వద్దనే ఉండాలని సూచించారు. అలాంటి వారికి ఇంటి వద్దకు వచ్చి పింఛన్లు అందజేస్తామని అన్నారు. ఎండల నేపథ్యంలో పూర్తి సౌకర్యాలు కల్పించి 100% పింఛన్లు పంపిణీ చేస్తామని వారు స్పష్టం చేశారు.



# సిద్ధం సభ ఏర్పాట్లు పరిశీలించిన నాయకులు

**నాయుడుపేట మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న మేమంతా సిద్ధం సభలలో భాగంగా నేడు నాయుడుపేటలో జరుపనున్నారు. నేడు నాయుడుపేటలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న మేమంతా సిద్ధం సభకు నిర్వహిస్తున్న ఏర్పాట్లను బుధవారం తిరుపతి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి, సూళ్లూరుపేట శాసన సభ్యులు కిలివేటి సంజీవయ్య. గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి మెరిగ మురళి, శ్రీ శ్రీ చెంగాళ్ళమ్మ అమ్మవారి ఆలయ కమిటీ చైర్మన్ దువ్వూరు బాలచంద్రా రెడ్డి, సూళ్లూరుపేట మునిసిపల్ చైర్మన్ దెబ్బల శ్రీమత్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లా చరిత్రలో నిలిచి పోయే విధంగా జగనన్న సిద్ధం సభను నిర్వహించనున్నామని తెలిపారు. ఈ సభకు హాజరయ్యే ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కలుగ కుండా అవసరమైన ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు. సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా పేద ప్రజల అభ్యున్నతికి ఎన్నో రకాల సంక్షేమ పథకాలు నిరంతరం అమలు చేస్తున్న మన ప్రియతమ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సిద్ధం సభకు విశేషంగా ప్రజలు హాజయ్యి, మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి మద్దతు తెలపాలని కోరారు. ఈ ఏర్పాట్ల పరిశీలనలో సంజీవయ్య తో పాటు నాయుడుపేట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కామిరెడ్డి రాజా రెడ్డి, టియం. ఆర్.గ్రూప్ అధినేత మోహన్ రెడీ. మాజీ ఎన్‌డిసిసి డైరెక్టర్ కలికి మాధవరెడ్డి, సజీవన్న యువ సేన అధ్యక్షుడు పొట్లపూడి రాజేష్, నాయుడుపేట మున్సిపల్ కౌన్సిలర్ షబ్బీర్, రహంతుల్లా స్టాలిన్, మొదలగు నాయకులు పాల్గొన్నారు.



# పెన్షన్ కోసం వృద్ధులు, దివ్యాంగుల పడిగాపులు

## - ఓజిలి సచివాలయం వద్ద ఎండలోనే వృద్ధుల తిప్పలు
## - పింఛను ఎప్పుడిస్తారు సార్ అంటూ ఎదురుచూపులు

**ఓజిలి మేజర్‌న్యూస్:** ఎంకి పెళ్లి సుబ్బి చావుకొచ్చింది" అన్న చందంగా ఎన్నికల కోడ్ వచ్చి ముసలి ప్రాణాలు తల్లడిల్లిపోయేలా చేసింది. ఎప్రిల్ నెల కాబట్టి పింఛను కాస్త నెమ్మదిగా 3వ తేదీన వస్తుందని, ఎలక్షన్ కోడ్ నేపథ్యంలో ఎవరికివారే సచివాలయాలకు వెళ్లి పింఛన్లు తెచ్చుకోవాలని ముందుగానే అవ్వా తాతలకు సమాచారం ఇవ్వడంతో బుధవారం తెల్లవారుతుండగానే వృద్ధులం తా ఓజిలి మండలం సచివాలయాలకు చేరుకున్నారు. ఓజిలి మండల కేంద్రంలోని స్థానిక సచివాలయం వద్ద పలువురు వృద్ధులు పింఛన్ డబ్బుల కోసం పడిగాపులు కాస్తున్నారు. ఈనెల మూడవ తేదీ వాలంటీర్లు కాకుండా సచివాలయ ఉద్యోగులే సచివాలయాల వద్ద పింఛన్లు పంపిణీ చేస్తారని అధికారులు తెలిపారు ఉదయం నుండే పలువురు వృద్ధులు సచివాలయాల వద్ద పించన్ డబ్బుల కోసం ఎదురుచూస్తూ కూర్చున్నారు. బ్యాంకుల వద్ద ఎదురుచూసిన డబ్బులు రాలేదని బ్యాంకులో నుండి తమ చేతికి డబ్బులు రాగానే పింఛన్లు పంపిణీ చేస్తామని సచివాలయ ఉద్యోగులు అంటున్నారు." ?? "ప్రతిపక్షాలపై నెపం నెట్టడానికి ఉద్దేశపూర్వకంగానే పెన్షన్ పంపిణీ ఆలస్యం చేస్తు న్నారంటూ పలువురు విమర్శలు గుప్పిస్తు న్నారు. ప్రతినెల 1వ తేదీ ఉదయం ఐదు గంటలకే ఇంటి వద్దనే పింఛన్ తీసుకునే వృద్ధులు వికలాంగులు ఏప్రిల్ నెల పింఛన్ తీసుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "లిబ్యాంకుల నుండి పింఛన్ డబ్బులు చేతికి అందిన తర్వాత పెన్షన్ పంపిణీ తేదీ నిర్ధారించి ఉంటే బాగుండేదని ఈ ఎండలకు పింఛన్ కోసం వచ్చిన పండుటాకులు తీవ్ర ఇబ్బంది లకు గురవుతున్నారు." "ఉదయం 9గంటలు దాటినప్పటికీ సచివా లయాల తలుపులు తెరవలేదు.. కనీసం ఏమయ్యిందో చెప్పే దిక్కూ లేదు.. అక్కడే ముసలివారంతా కూర్చొని పడిగాపులు కాస్తున్నారు." "నెత్తిపై మండుటెండ .గొంతు తడిపే దిక్కూ లేదు..! కొన్ని చోట్ల పింఛన్ సొమ్ము ఇంకా బ్యాంకుల్లో పడలేదు. ఎప్పుడు సొమ్ము వస్తుం దో తెలీదు.. అని చెబుతుండటంతో అసలు పింఛను వస్తుందో.. రాదో అనే సందిగ్ధంలో ఉసూరుమని వృద్ధులు కాళ్లనీడుస్తున్నారు. ఎండలో అగచాట్లు పడుతున్నాం.. కనీసం ఒక్క మాట చెప్పే దిక్కూ లేదు.. అంటూ ముసలివారు ఆవేదనతో మొరపెట్టుకుంటున్నారు."







# ముగిసిన గంగ జాతర

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కొల్లాగుంట పంచాయతీలో వెలసిన గంగజాతర వైభవంగా నిర్వహించారు. మంగళవారం అర్ధరాత్రి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులు కర్పూర హారతి మొక్కులు తీర్చుకున్నారు. జాతర సందర్భంగా భక్తులు వివిధ వేషాలతో నిర్వహించారు. ఆలయం చుట్టూ విద్యుత్ దీపాలక ఏర్పాటు చేశారు. బుధవారం ఉదయం ఆలయం వద్ద మహిళలు భక్తిశ్రద్ధలతో పొంగళ్ళ పెట్టి నైవేద్య సమర్పించారు.

# పెన్షన్ కోసం వచ్చి వృద్ధుడి మృతి

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గం, ఎర్ర వారి పాలెం మండలం లోని నెరబైలు సచివాలయం దగ్గర పింఛను తీసుకోవడానికి వేచి ఉన్న వృద్ధుడు షేక్ అసం సాహెబ్ కళ్ళు తిరిగి పడిపోవడంతో స్థానికంగా ఉన్న ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లేలోగా మార్గమధ్యంలోనే చనిపోయినట్టు స్థానికులు తెలిపారు. దీనికి సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.




జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

# పెన్షన్ల విషయంలో రాజకీయం చేస్తున్న వైసిపి

### ప్రతిపక్షాలపై ఆరోపిస్తూ రాజకీయంగా వాడుతున్న జగన్ రెడ్డి...గొల్ల నరసింహ యాదవ్ వార్డుల పర్యటనలో ఆరోపణ



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్...** పెన్షన్ల విషయంలో వైసిపి ప్రభుత్వం రాజకీయం చేస్తుందని తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నరసింహ యాదవ్ ఆరోపించారు బుధవారం నగర పరిధిలో సచివాలయాల్లో పర్యటించిన వృద్ధులు వితంతువుల పడి కాపులను గమనించి ఆయన మాటాడారు గతంలో 75 రూపాయల నుంచి 2000 వరకు టిడిపి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రభుత్వ అధికారులను నియమించి వారితో పింఛన్ అందించిన రోజులు ఉన్నాయి అయితే జగన్ ప్రభుత్వం వాలంటీర్ వ్యవస్థకు ప్రాధాన్యమిచ్చి ప్రతిపక్షాలపై బురద జల్లడానికి పింఛన్ విషయంలో రాజకీయం చేస్తున్నారని ఆయన ఆరోపించారు మద్యం షాపుల వద్ద ప్రభుత్వ అధికారులను రెవెన్యూ యంత్రాన్ని నిలబెట్టే విషయంలో తీసుకున్న శ్రద్ధ పెన్షన్ విషయంలో ఎందుకు తీసుకోలేదని ఆయన ప్రశ్నించారు. సచివాలయ సిబ్బంది ద్వారా మూడో తేదీ నుంచి పెన్షన్లు ఇప్పిస్తామన్న జగన్ రెడ్డి కనీసం సచివాలయ సిబ్బందికి వారి ఖాతాల్లో డబ్బులు జమ చేయకపోవడం పడిగాపులు కాసుకో వడం చాలా దారుణంగా ఉందని ఆయన ఆరోపిం చారు. పలు వార్డులకు సచివాలయ సిబ్బంది ఖా తాల్లో నగదు జమ కాలేదని కనీసం 7 గంటల వరకైనా మేము పెన్షన్లు ఇస్తామని వైఎస్ సిబ్బంది చెప్పడం ఆశ్చర్యంగా ఉందని ఆయన ఎద్దేవా చేశా రు. రాజకీయం అంటే ప్రతిపక్షపాలపై ఎదుర్కోవాలి గాని వృద్ధులు వితంతువులపై రావాల్సిన నగదును అందించకుండా రాజకీయ లబ్ధి కోసం బురదజల్లే ఆలోచన ఆయనకు మాత్రమే తగునని ఆయన పేర్కొన్నారు. మాట తప్పను మడం తిప్పను అన్న జగన్ రెడ్డి ఈ రాజకీయ లబ్ధి కోసం ఎందుకు ఇలాంటి ప్రయత్నాలు చేస్తున్నారో వారి వ్యక్తిగతనికే వదిలేస్తామని ఆయన తెలిపారు. రానున్న ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు వచ్చిన ఎన్నికల్లో మన గెలుపు తథ్యమని 2024 నుంచే 4000 రూపాయలు పింఛను ఇచ్చే విధంగా మన అధినేత చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని అదే హామీతో మన ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయుడు, నగర ప్రధాన కార్యదర్శి మహేష్ యాదవ్, నగర ప్రధాన కార్యదర్శి మహేష్ యాదవ్, పార్లమెంట్ కార్యాలయం కార్యదర్శి చేజర్ల మనోహరాచారి, 46 డివిజన్ యూనిట్ ఇన్ చార్జ్ శ్రీనివాస యాదవ్, బూత్ కన్వీనర్లు వెంకటేష్ రెడ్డి, బివియస్ లోకేష్, భానుచంద్ర, ఈశ్వర్, పాల్గొన్నారు.

## ఘనంగా మార్కెట్ గురవారెడ్డి పుట్టినరోజు వేడుకలు



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్...** ఇందిర ప్రియదర్శిని కూరగాయల వైసీపీ నేత, మార్కెట్ చైర్మన్ గురువారెడ్డి పుట్టినరోజు వేడుకలు యువరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు బుధవారం రాత్రి ఇందిరా ప్రియదర్శిని మార్కెట్లో భారీ కేకును కట్ చేసి ఆయనకు అందజేశారు. సందర్భంగా శాలువుతో సత్కరించి గజమాలను వేసి గురువారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేష్, మురళి, శీను, పద్దు, సారథి, సుబ్బు, గోపి, మోహన్, సిసింద్రీ, సీఎం గౌడ్, పెద్ద ఎత్తున ఆయన మద్దతుదారులు తో కలిసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. గురువారెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే కరుణాకర్ రెడ్డి ప్రత్యేకంగా ఫోన్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## శాస్త్రోక్తంగా శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి పుష్పయాగానికి అంకురార్పణ

**చంద్రగిరి, మేజర్ న్యూస్...** శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో ఏప్రిల్ 4న జరుగనున్న పుష్పయాగానికి బుధవారం సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ జరిగింది. సాయంత్రం 6 గంటల నుండి పుణ్యాహవచనం, మృత్సంగ్రహణం, సేనాధిపతి ఉత్సవం, అంకు రార్పణం చేపట్టారు.ఏప్రిల్ 4న ఉదయం 10 నుండి 11 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనం, కొబ్బరినీళ్లతో అభిషేకం చేస్తారు. మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు పుష్పయాగం జరుగనుంది. ఇందులో తులసి, చామంతి, గన్నేరు, మొగలి, మల్లె, జాజి సంపంగి, రోజా, కలువలు వంటి పలురకాల పుష్పాలతో స్వామివారికి అభిషేకం చేస్తారు.శ్రీవారి పుష్పయాగాన్ని పురస్కరించుకుని ఏప్రిల్ 4న తిరుప్పావడ, నిత్య కల్యాణోత్సవం సేవను టీటీడీ రద్దు చేసింది. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గోపినాథ్, సూపరింటెండెంట్లు చెంగల్రాయలు, వెంకట స్వామి, టెంపుల్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. .